వాసవి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
2-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 301 పేజీలు: 10+4 వెల: 6.50

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



# తొలిరోజే రగడ..రగడ

## 'సర్'పై చర్చకు విపక్షాలు పట్టు, ఉభయ సభలు పలుమార్లు వాయిదా
## గందరగోళం మధ్యే బిల్లులు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి
## మణిపూర్ జిఎస్‌టి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే ఉభయ సభల్లో రభస చోటు చేసుకుంది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. లఘు చర్చకు అవకాశమిస్తామని ప్రభుత్వం హామీఇచ్చినా ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడ్డాయి.లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలో >>2


సోమవారం దిత్వా ప్రభావంతో నెల్లూరులో నీట మునిగిన ఇళ్లు

# బలహీనపడిన 'దిత్వా'

## కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడు,పుదుచ్చేరి తీరం వెంట ఉత్తరం దిశగా కదులుగూ రెండు రోజులుగా తీరప్రాంత జిల్లాల ప్రజల్ని వణికిస్తున్న దిత్వా తుఫానున ఆదివారం సాయంత్రం తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంపై వర్షాల ప్రభావమూ తగ్గనుంది. తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురిశాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట గంటకు 45 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని,సముద్రం అలజడిగా ఉంటుందని,విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ >>2

# విజన్‌తోనే అభివృద్ధి

## కోకాపేట భూముల ధరలే ఉదాహరణ
## పుష్కరాలకు ముందే 'పోలవరం' పూర్తి
## కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి
## పెన్షన్ల కోసం 18నెలల్లో రూ.50,763 కోట్లు ఖర్చుచేశాం
## తలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు అందిస్తాం
## ఉంగుటూరులో 'ఎన్టీఆర్ భరోసా' లో సిఎం చంద్రబాబు


సోమవారం ఉంగుటూరులో ప్రజావేదిక సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు జిల్లా, డిసెంబరు 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్య మంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన >>2

# సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజేస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు >>2

## వల్లభనేని అనుచరులు కోర్టులో లొంగుబాటు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎంఎల్‌ఏ వంశీతో పాటు ఆయన అనుచరులు నిందితులుగా ఉన్నారు.వారంతా విజయవాడ కోర్టులో సోమవారం లొంగిపోయారు. వారంతా కొంత కాలం నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. >>2

## జోగి బ్రదర్స్ నెల్లూరు తరలింపు
## ముగిసిన కస్టడీ

**విజయవాడ, డిసెంబరు1, ప్రభాత వార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితునిగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్,అతని సోదరుడు రాము మరో పర్యాయం పోలీసు కస్టడీకి అడిగేందుకు ఎక్సైజ్ పోలీసులు కోర్టును ఆశ్రయించనున్నారు.ఇప్పటికే నాలుగురోజులు వారిని కస్టడీలోకి తీసుకుని ఎక్సైజ్ పోలీసులు విచారణ జరిపారు. నిన్నటితో ఈ విచారణ ముగిసింది.ఈ విచారణలో కీలక ఆధారాలను ముందుంచి ప్రశ్నించినా ఏమాత్రం నోరు విప్పలేదు. నోరు తెరిచినా 'మాకు తెలీదు. సంబంధం లేదు. గుర్తు లేదు'అని మొక్కుబడి సమాధానాలతోనే జోగి సోదరులు సరిపుచ్చారు. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18),అతని సోదరుడు రాము(ఏ19) కస్టడీలో విచారణకు సహకరించలేదని తెలిసింది. నాలుగు రోజుల పాటు నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు వీరిని కస్టడీకి తీసుకున్నారు. ప్రశ్నించేందుకు మొదటి రోజు 30 నిముషాలే దొరికింది. ఇంకోరోజు కస్టడీ కావాలని కోర్టులో వేసిన పిటీషన్‌కు అనుమతి లభించడంతో ఆదివారం కూడా విచారించారు. ఐదు రోజుల విచారణ అనంతరం సాయంత్రం వైద్య పరీక్షలు చేయించి ఎక్సైజ్ కోర్టులో >>2

## అనిల్ చోక్రాకు 3 రోజుల కస్టడీ
### ఎపి లిక్కర్ స్కాం కేసు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో అనిల్ చోక్రాను 3 రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఏ49 నిందితుడిగా ఉండి విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా అనిల్ చోక్రా ఉన్నాడు. అతడిని పోలీసులు గత నెలల్లో ముంబాయిలో అరెస్ట్ >>2

# కలవర పెడుతున్న కొత్త జ్వరాలు!

## రాష్ట్రంలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు
## కీటకం కుట్టడంతో అనారోగ్యానికి గురై విజయనగరం ప్రాంతం మహిళ మృతి

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వింత జ్వరం ప్రజలను వణికిస్తుంది.కొత్త మట్టిపురుగు స్క్రబ్ టైఫస్ ద్వారా వ్యాపిస్తున్న ఈ జ్వరంతో ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న రాజేశ్వరి(36) అనే మహిళ, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, స్క్రబ్ టైఫస్ సోకిందని నిర్ధారించిన వైద్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి రాష్ట్రంలో అన్ని జిల్లాలో వ్యాపిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు చిత్తూరులో 379, కాకినాడలో 141, విశాఖపట్నంలో 123, వైఎస్సార్ కడపలో 94, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో 86, అనంతపురంలో 68, తిరుపతిలో 64, విజయనగరంలో 59, కర్నూలులో 42, అనకాపల్లిలో 41, శ్రీకాకుళంలో 34, అన్నమయ్యలో 32, గుంటూరులో 31, నంద్యాలలో 30 కేసులు నమోదైనట్లు తెలిపిన వైద్య శాఖ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్ తో ఈ వ్యాధి నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన స్క్రబ్ టైఫస్ అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫివర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్‌లో ఎండీగా పని చేస్తున్న డ్రా. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంత వరకూ కనిపించలేదని ఆయన అన్నారు .మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు.


ఎక్కువ కాలం జ్వరం ఉండటం,విపరీతమైన ఒంటి నొప్పులు, తలనొప్పి, కొన్ని సార్లు తలనొప్పి,ప్లేట్ లెట్స్ పడిపోవడం, క్రియాటిన్ పెరగడం సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిరక్ష్యం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ అయన అన్నారు.

# ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

## రాజీనామాలు ఆమోదించాలని కౌన్సిల్ ఛైర్మన్‌కు వినతి

**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** శాసన మండల సభ్యులుగా వైకాపాకు రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు మా రాజీనామాలు ఆమోదించాల్సిందిగా శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజుకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.గతంలోనే రాజీనామా చెసినప్పటికీ ఆమోదించకపోవడంతో ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టు ను ఆశ్రయించారు.ఈ విషయంపై న్యాయస్థానం ఎమ్మెల్సీల రాజీనామాలపై విచారణ చేయాల్సిందిగా న్యాయస్థానం ఉత్తరువుల్లో సూచించింది.ఈ కారణంగా కర్రి పద్మశ్రీ పోతుల సునీత,బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్రి రాజశేఖర్,జయ మంగళ వెంకటరమణ ఐదుగురు ఎమ్మెల్సీలను శాసనమండలి వద్ద రాజీనామాలు గల కారణాలను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు.పార్టీలు మారినందున వైకాపా ఎమ్మెల్సీలుగా కొనసాగలేమని ఛైర్మన్‌కు వివరించారు.సభ్యుల నుంచి కారణాలు తెలుసుకోకుండా రాజీనామాలు ఆమోదించక పోవడం జరిగిందని తెలిపారు.అందువలన వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకునేందుకు పిలిపించి విచారించామని దీనిపై పరిశీలించి త్వరలో రాజీనామా విషయాలపై స్పందిస్తానని మండల ఛైర్మన్ వివరించారు.పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీగా కొనసాగలేమని రాజీనామాలు దయతో ఆమోదించాలని మర్రి రాజశేఖర్ ఛైర్మన్ కోరినట్లు విలేకరులకు తెలిపారు.సోమవారం ఛైర్మన్ విచారణ అనంతరం శాసనమండలి బయట లేఖలతో మాట్లాడుతూ గతంలోనే టిడిపిలో చేరినందున ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.వైకాపాలో గౌరవం లేనందునే అవమానాలు భరించలేక టిడిపిలో చేరినట్లు వివరించారు.ఆ పార్టీలో వ్యక్తిగతంగా ఒక కులాన్ని టార్గెట్‌గా చేసి అవమానిస్తున్నారని వివరించారు.పార్టీకి 10సంవత్సరాలు సేవ చేసినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని చివరి సంవత్సరం ఎమ్మెల్సీగా ఇచ్చి అవమానించారని తెలిపారు. అందువలన గౌరవం లేని పార్టీలో ఇమడలేక టిడిపిలో గౌరవంతో కొనసాగాలని పార్టీ మారినట్లు అభిప్రాయాన్ని తెలిపారు. **అధికార పార్టీలో చేరి ప్రతిపక్ష ఎమ్మెల్సీగా కొనసాగనున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ:** ఎన్నికల అనంతరం టిడిపికి ప్రజల పట్టకం కట్టడంతో ఎమ్మెల్సీగా ఉన్న నేను ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ అధికారపక్షంలో చేరినట్లు వైకాపా ఎమ్మెల్సీ తెలిపారు. >>2

# సిఐడి నివేదికే కీలకం



## 35మందికిపైగా విచారణ,150 పేజీలు పైగా సమాచారం సేకరణ
## పరకామణి చోరీ కేసులో హైకోర్టు తీర్పు కోసం నిరీక్షణ
## నిందితుడిని కాపాడిన సూత్రధారుల అరెస్ట్ తప్పదా!?

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి అధికారులు పూర్తినివేదికలను ఈరోజు (మంగళవారం) హైకోర్టుకు సమర్పించనున్నారు. ఈనేపథ్యంలో గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వరకుదాదాపు 26రోజులు వరుసగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్, ఆయన నేతృత్వంలోని అధికారుల బృందం హైకోర్టు ఆదేశాలతో సమగ్రంగా దర్యాప్తు చేసింది. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి సిడి రికార్డులు, ఎఫ్ఐఆర్‌ను, సిసిటివి పుటేజీలను కూడా స్వాధీనం చేసు కున్నారు. స్వయంగా సిఐడి డిజి పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా పరిశీలించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రనుండి కూడా వివరాలు రాబట్టారు. కొన్ని సిసిపుటేజీలు >>2

# ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం



## మిరపకాయలు లేకుండానే కారం తయారు చేస్తున్న కేటుగాళ్లు?
## ప్రజల ఆరోగ్యంతో మిల్లర్ల యజమానులు, ఏజెంట్ల చెలగాటం
## రూ.కోట్లకు పడగలెత్తిన బడాబాబులు
## మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం

**గుంటూరు మిర్చి యార్డు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డును అడ్డాగా చేసుకొని చుట్టుపక్కల కొంతమంది మిల్లుల యజమానులు, ఏజెంట్లు కేంద్రాలను ఏర్పాటు చేసి కల్తీ కారంను అడ్డగోలుగా సరఫరా చేస్తున్నారు... గుంటూరు మిర్చి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇంత పెద్దస్థాయిలో గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డు చుట్టు పక్కల కొన్ని మిల్లులను ఏర్పాటు చేసి నాణ్యమైన కారం అంటూ ప్రజలు గుర్తించలేని విధంగా కొంతమంది కారం విక్రయ ఏజెంట్లు మిల్లుల యజమానులు కలిసి కల్తీ కారాన్ని తయారుచేసి వారి కళ్ళల్లో కొడుతున్నారు. వాస్తవానికి మంచి నాణ్యమైన మిరపకాయలను కొనుగోలు చేసి కారం తయారు చేసుకునేందుకు ప్రతి ఇంట్లో గృహిణిలు ఇష్టపడతారు. అయితే గుంటూరు కేంద్రంగా ఇక్కడ తయారుచేస్తున్న కల్తీ కారంలో అసలు మిరపకాయలే లేకుండా తయారు చేస్తున్నారంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యానికి గురికాక తప్పని పరిస్థితి దాపురించింది. మిరపకాయల నుంచి తీసి పడేసిన కేవలం తొడిమెలతో కారం తయారు చేయడం ఒక పద్ధతైతే, గర్బాలు పోయిన కాయలను, ఫంగస్ వచ్చి చెడిపోయిన కాయలతో పూర్తిగా పాడైపోయిన తాలుకాయలు సేకరించి కల్తీ కారం తయారు చేసి మార్కెటింగ్ చేయటంలో సిద్ధహస్తులుగా మారారు. ఇలా తయారుచేసిన పొడిలో పామాయిల్‌ని మిక్స్ చేసి, రంగులు కలిపి నాణ్యమైన కారంగా తక్కువ ధరకే అమ్ముతున్నాం అంటూ మార్కెటింగ్ వ్యాపారం చేసే కల్తీ కేటుగాళ్లు కోట్ల సంపాదనకు పడగలెత్తారు. ఇటువంటి కారాన్ని ఏపీలోని అన్ని జిల్లాలతో పాటు ఇతరరాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తున్నారంటే ఈ కల్తీకారం వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో జరుగుతుందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది కల్తీ కారం అని తెలియక తినటం వల్ల అనేకమంది పెద్దల నుంచి చిన్నపిల్లల వరకు అనారోగ్యాలకు గురవుతున్నారు. దీనివల్ల అనారోగ్యాలకు గురై ఆసుపత్రిచుట్టూ తిరుగుతూ >>2

# విజన్‌తోనే అభివృద్ధి

>> వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందు కుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533మందికి రూ.3కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన

## ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం

>> తమ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అసలు ఎందువల్ల ఇటువంటి కొత్త రోగాలు వస్తున్నాయి అని గుర్తించలేని స్థితిలో వైద్య అధికారులు అప్పటికప్పుడు వాళ్లకు తోచిన వైద్యం అందించటం జరుగుతుంది. ప్రజలు ప్రాణభయంతో వైద్యులు అడిగినంత కట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. చివరకు ఇటువంటి కల్తీల వల్ల అనారోగ్యాలకుగురవుతున్నామని అనేకమంది గుర్తించలేకపోవడం హాస్యాస్పదం. ఈ కల్తీ కారం గుట్టు గమనించి అనేకమంది నివ్వెర పోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు కేంద్రంగా జరుగుతున్న ఈ కల్తీ కారం దందా, యదేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ అధికార యంత్రాంగం మొ ద్దు నిద్ర వీడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ స్థాయిలో రంగులు కలిపిన కల్తీ కారం వ్యాపారం జరుగుతున్న ఎటువంటి దాడులు జరగకపోవడమే ఇందుకు నిదర్శనం అనే అనుమానాలు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ నాయకుల పలుకుబడి కలిగిన వ్యక్తులు కావడం వల్లే అధికారులకు తెలిసి కూడా ఇదంతా జరుగుతుందా అని కూడా అనేకమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జేబులు నింపటం వల్లే రంగు కలిపిన కల్తీ కారం తయారుచేసే ఏజెంట్లు, మిల్లుల యజమానుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని స్థానికంగా గుంటూరు మిర్చి యార్డులో, ఆ చుట్టు పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది వ్యాపారులు ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. ఇక్కడ ఇంత ఘోరం జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ ఆఫీసర్లు, విజిలెన్స్ విభాగం అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

>> లబ్ధి చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది. ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

## బలహీనపడిన 'దిత్వా'

>> నుంచి అతి భారీ వర్షాలు అంబేద్కర్ కోనసీమ,పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు, బాపట్ల,పల్నాడు,ప్రకాశం,వైఎస్సార్ కడప,అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ,తూర్పుగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.దిత్వా తుఫాను దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతున్నారు. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ నేలపాలవుతుందనే భయం వారిని వెంటాడుతోంది. దాంతో వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాకపోయినా ముందస్తుగానే కోసేస్తున్నారు. ఒక్కసారిగా అన్నదాతలు పంట కోత పనులు చేపట్టడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. గతంలో యంత్రంతో ఎకరా పంట కోయడానికి రూ.2500 ఉండగా, ప్రస్తుతం రూ.4 వేలకు పైనే తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. యంత్రాలు,కూలీల కొరత ఉండడంతో కృష్ణాజిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కొలుగుమట్టి నాగేశ్వరరావు రాత్రివేళ హార్వెస్టర్‌తో పంటను కోయించారు. తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని హోంమంత్రి అనిత ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి సమీక్షించారు. తదనుగుణంగా అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేసారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని అప్రమత్తం చేయాలని,ప్రాణనష్టంలేకుండా చూడాలని చెప్పారు. దిత్వా తుఫాను దృష్ట్యా దక్షిణ కోస్తా,రాయలసీమ, జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుఫాను సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన సమీక్షించారు.

## దిత్వా ప్రభావంతో నీట మునిగిన ఇళ్లు

### భారీ వర్షాల సమయంలో వరద నీటిలోనే ఇరగాళమ్మ సంఘం

**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రభుత్వాలు ఎన్ని మారినా అభివృద్ధి పథకాలు పేదల దరి చేరకపోవడంతో వారి బ్రతుకుల్లో మార్పు రాని దయనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి. నెల్లూరులోని ఇరుగాళమ్మ సంఘం ఇందుకు ఓ ఉదాహరణ. అక్కడ నివసించే వారంతా రెక్కాడితే గాని డొక్కాడని ప్రజానీకమే. తుఫాన్లు, భారీ వర్షాలు, వరదలు సంభవించిన సమయాల్లో వీరి ఇళ్ల నీట మునిగి, వీరంతా దయనీయ పరిస్థితుల్లో బతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా వీరి ధరిచేరేది ఏ కొన్ని మాత్రమే. భారీ వర్షాల సమయాల్లో ఇరుగాలమ్మ సంఘం ఒడ్డు మార్జిన్ పక్కన నివాసం ఉంటున్న పేదల ఇళ్లన్నీ వరద నీటిలోనే ఉంటున్నాయి. ఇది పాలకులకు తెలిసి గత కొన్నేళ్లుగా జరుగుతున్నదే. ఇటీవల ఈ ఇళ్లన్నీ వరద ముంపుకు గురికాగా ప్రభుత్వం ఆక్రమణలను తొలగించి యంత్రాల సాయంతో ఓ సైడ్ కాలువను తవ్వింది. తాత్కాలికంగా చేపట్టే ఇలాంటి పనుల వల్ల వరద నీరు ఏ మాత్రం తగ్గకపోగా మరో మారు వీరి ఇళ్లన్నీ వర్షపు నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పాలకులు పునరాలోచించి ఈ ప్రాంతంలో ఇళ్ల వరద ముంపుకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుతున్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలు

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీక్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మేరకు సోమవారం అధికారికంగా సంబంధిత యంత్రాంగం ద్వారా ఒకఉత్తర్వును అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ పాలసీ 2025-30 మధ్య అయిదేళ్ళ పాటు అమలులో ఉంటుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఏర్పాటు చేసే సంస్థలకు మాత్రమే ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సంస్థలకు చెల్లించే ప్రోత్సాహకాలు సంస్థను గుర్తించేందుకు అనుసరించే నిబంధనలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో కీలకంగా ప్రస్తావించింది. అందుకు అనుగుణంగా టైలర్ మేడ్ విధానంలో ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించనుంది.

## ఢిల్లీ భూగర్భ జలాల్లో యురేనియం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగిస్తోంది. కేంద్ర భూగర్భ జల మండలి 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.



సోమవారం గోపీనాథపట్నంలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి కుటుంబంతో సిఎం చంద్రబాబు

చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగి స్తోంది. దీపం2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం.

పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



సోమవారం ఢిల్లీ చేరుకున్న మంత్రులకు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు

## ఢిల్లీలో మంత్రులు లోకేష్, అనిత

### కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో నేడు భేటీ

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీకి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత సోమవారం హస్తినకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, లావు కృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పార్థసారథి, అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, అంబికా లక్ష్మీ మ్నారాయణ ఉన్నారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ కూడా మంత్రులకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు లోకేశ్, అనిత మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో వేర్వేరుగా భేటీ కానున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ఖిమొంథాఖి తుఫాను వల్ల జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులకు అందించి, సహాయం కోరనున్నారు. తుపాను ప్రభావం, పంట నష్టం, పునరావాస చర్యలకు అవసరమైన నిధులపై వారు చర్చించనున్నారు.

## తొలిరోజే రగడ..రగడ

>> విపక్ష సభ్యులు ఓట్ చోర్, గద్దీ చోర్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబూని వెల్‌లోకి దూసుకెళ్లి సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. విపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. "ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది.. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదు. ప్రశ్నోత్తరాలకు విపక్షాలు సహకరించాలి" అని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. ఈ మేరకు సభను 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం 12గంటలకు సభ ప్రారంభం కాగానే, విపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్యే కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, పంకజ్ చౌదరి, కీర్తివర్ధన్ సఇంగ్ తమతమ మంత్రిత్వ శాఖల తరఫున పత్రాలు సమర్పించారు. అలాగే, రసాయనాలు, ఎరువులపై స్టాండింగ్ కమిటీ రెండు నివేదికలను లోక్‌సభకు సమర్పించింది. కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బెంగళూరు ఐఐఎస్‌సికు ఇద్దరు లోక్‌సభ సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, దివాలా మరియు దివాలా కోడ్ (సవరణ) బిల్లు, జాన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలకు గడువు పొడిగించాలని మరో తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఇదే సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, మణిపూర్‌కు చెందిన జీఎస్టీ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. హెల్త్ సెక్యూర్టీ, నేషనల్ సెక్యూర్టీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. సభ్యుల గందరగోళం మధ్యే ఆయా బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా ప్రకటించారు. మరో వైపు సిర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభమైనప్పటికి విపక్షాల ఆందోళనతో మంగళవారానికి ఉభయ సభలు వాయిదాపడ్డాయి. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రాధాకృష్ణన్ రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభినందించారు. అదే సమయంలో మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా తర్వాత ఆయనకు వీడ్కోలు పలకలేకపోవడం పట్ల ప్రతిపక్షాల నిరాశను వ్యక్తం చేశారు.

## ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

>>సోమవారం శాసనమండలి ఛైర్మన్ వద్ద విచారణకు హాజరైన అనంతరం బయట విలేకరులతో మాట్లాడారు.నా వ్యాపారాలు రాజకీయ భవిష్యత్తు స్థానిక ప్రజల ఇబ్బందులు అవసరాలను తీర్చేందుకే పార్టీ మారినట్లు తెలిపారు.అందువలన నా రాజీనామా ఆమోదించాల్సిందిగా ఛైర్మన్‌కు వివరించినట్లు తెలిపారు.ప్రజల్లో విశ్వాసంలేని పార్టీలో కొనసాగలేనందున వైకాపాకురాజీనామా చేసినట్లు వివరించారు.

## నిన్న సిఎం ఇంటికి డికే.. నేడు డికే ఇంటికి సిఎం

**బెంగళూరు, డిసెంబరు 1:** కర్నాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు వర్గాలు విడిపోయారు. అయితే, నేతలను మళ్లీ ఒకేతాటిపైకి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇటీవల డీకే శివకుమార్ సీఎం నివాసానికి అల్పాహారం కోసం వెళ్లి ఈ అంశంపై చర్చించారు. తాజాగా డీకే ఇంటికి సీఎం సిద్ధరామయ్య నివాసానికి వెళ్లబోతున్నారు. మంగళవారం శివకుమార్ ఇంటికి వెళ్లనున్నారు. అయితే, తనకు ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదని సీఎం తెలిపారు. శనివారం అల్పాహారం సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి పార్టీ శ్రేణులకు ఐక్యతా సందేశం ఇచ్చారు. పార్టీ హైకమాండ్ నిర్ణయమే శిరోధ్యామని స్పష్టం చేశారు. సమాచారం మేరకు పార్టీ హైకమాండ్ సిద్ధరామయ్యను ప్రస్తుతానికి రాబోయే అసెంబ్లీ సమావేశాల వరకు సీఎంగా కొనసాగాలని సూచించింది. ఈ క్రమంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ డీకే శివకుమార్ తనను మంగళవారం అల్పాహారానికి తన ఇంటికి రావాలని కోరారని ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదన్నారు. ఆహ్వానిస్తే తాను ఖచ్చితంగా వెళ్తానని ఆయన నుంచి ఆహ్వానం వస్తుందని అనుకుంటున్నానన్నారు. సీఎం వ్యాఖ్యలపై డీకే శివకుమార్ స్పందిస్తూ ఇది తనకు సీఎంకు మధ్య ఉన్న విషయమని తాము అన్నదమ్ముల్లా కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎంకు తన ఇంటికి అల్పాహారానికి ఆహ్వానించారు. వాస్తవానికి కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తుంది. ఇద్దరు నేతలు చెరో రెండున్నరేళ్లు సీఎంగా పని చేసేందుకు ఒప్పందం జరిగిందని ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు అవుతున్న సందర్భంలో నాయకత్వ మార్పు తథ్యమని ప్రచారం జరుగుతున్నది. ఇద్దరు నేతల భేటీ మధ్య సయోధ్య కుదిరిందని వివాదానికి తెర పడినట్లేనని భావిస్తున్నారు.

## సిఐడి నివేదికే కీలకం

>> స్వాధీనం చేసుకున్నారు. 35మందివరకు సాక్షులను, నిందితుడ్ని, కీలక అధికారులను విచారణ చేసి 150పేజీలుపైగా సమాచారం సేకరించి రికార్డుచేశారు. నిందితుడు సివి రవికుమార్ ఆయన సతీమణి రమ్యను విచారణ చేసి పలు ఆధారాలు రాబట్టారు.ఇంకా ఈ కేసులో వైసిపి ప్రభుత్వ హయాంలోని టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్లు వైవిసుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్ఒ పద్మనాభంను, అప్పటి తిరుమల సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను అప్పటి పరకామణి విధుల్లో ఉన్న టిటిడి అధికారులను వరుసగా 35మందిని విచారణ చేశారు. నిందితుడు రవికుమార్ భక్తులు సమర్పించిన కానుకల్లో అమెరికన్‌డాలర్లు 920 డాలర్లు విలువైనవి చోరీ చేస్తూ 2023 ఏప్రిల్‌లో పట్టుబడిన విషయం విదితమే. తదుపరి అతనిపై పోలీసు కేసు నమోదు చేయడం, పోలీసులు చట్టప్రకారం వ్యవహరించకుండా లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీకుదుర్చుకోవడం చేశారు.అదే సంవత్సరంమేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అంతేగాక ఈ చోరీకేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది.దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్దిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిగింది. నిందితుడుకు సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది. మరో కీలకంగా తిరుపతిలో రెండో అదనపు న్యాయస్థానం సిబ్బందిని సిఐడి అధికారులు ప్రశ్నించి కొంత కీలక విషయాలను సేకరించారు. సమగ్ర సమాచారంతో పరకామణిలో చోరీ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం నేడు హైకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తికి సమర్పించనున్నారు. తదనంతరం న్యాయస్థానం ఎలాంటితీర్పు వెలువడిస్తుందనేది మాత్రం రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠ కలిగిస్తోంది.

## జోనల్ వ్యవస్థ ఏర్పాటు, అధికారుల నియామకం

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను విశాఖ,అమరావతి,రాయలసీమ పేరిట మూడు జోన్‌లుగా విభజించాలని నిర్ణయించిన విశాఖ జోన్‌లో 9,అమరావతి జోన్‌లో 8,రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉండగా, ఈ ప్రణాళికలను నీతి ఆయోగ్,సింగపూర్ సంస్థల సూచనల ఆధారంగా రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్టీరింగ్ కమిటీ వ్యవహారాలను పర్యవేక్షించనుంది. ప్రతి జోన్‌కు సీనియర్ ఐఎఎస్ అధికారిని సీఈవోగా నియమించగా,విశాఖ జోన్‌కు యువరాజ్,అమరావతి జోన్‌కు ముఖేష కుమార్ మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు నియమితులయ్యారు. ఈ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో వెలువడనున్నాయి.

## నెల్లూరు తరలింపు

>> న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. కస్టడీలో అడిగిన ప్రశ్నలు,నిందితుల సమాధానాలను పోలీసులు కోర్టులో సమర్పించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించాలని న్యాయాధికారి లెనిన్‌బాబు ఆదేశించారు. దీంతో వీరిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. కస్టడీలో పోలీసులు జనార్ధనరావు, జగన్మోహనరావులతో ఆర్థిక,వ్యాపార,వ్యక్తిగత సంబంధాలపై ప్రశ్నలు అడిగారు. గతంలో వీరు కలిసున్న ఫొటోలను చూపించి వివరాలడిగినా జనార్ధన్‌రావు ఎవరో తెలియదని సమాధానమిచ్చారు. జోగి రాము,జనార్ధన్‌రావు మధ్య 18 కాల్స్ ఉన్నాయి. వీటి గురించి అడిగినా సరైన సమాధానం చెప్పలేదు. 2020లో జరిగిన యూపిఐ లావాదేవీలపై ప్రశ్నించినా తనకు గుర్తులేదని రాము జవాబిచ్చినట్లు సమాచారం. జోగి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను వారి ముందు ఉంచి పెద్ద మొత్తంలో నగదు ఎవరు, ఎందుకు జమ చేశారని ప్రశ్నించినా తెలియదనే చెప్పారు. మీకు ఎందుకు ఇంతత ఆదాయం వచ్చిందని అడిగినా సమాధానం లేదు.

**విజయవాడ జైలుకు మార్చండి: జోగి రమేష్ వినతి**

నెల్లూరునుంచి విజయవాడ జిల్లా జైలుకు మార్చాలని న్యాయాధికారిని జోగి రమేష్ కోరారు. స్టడీ అనంతరం న్యాయాధికారి ఎదుట హాజరుపర్చినప్పుడు జైలు మార్పు గురించి అడిగారు. దూరమైనందున బెజవాడకు మార్చాలని కోరారు. ఇక్కడ ఖాళీలు లేవని చెప్పి,నెల్లూరు కారాగారానికి తరలించాలని జడ్జి ఆదేశించారు.

## 3 రోజుల కస్టడీ

>> చేసి విజయవాడ తీసుకుని వచ్చారు. విజయవాడ కోర్టు అతని పక్షం రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించింది. ఈ కేసులో అతడిని పోలీసులు కస్టడీకి కోరారగా విజయవాడ కోర్టు అనుమతిని ఇచ్చింది.

## కోర్టులో లొంగుబాటు

>> న్యాయస్థానాల ద్వారా బెయిల్ ప్రయత్నించారు.ఆ దిశలో ఫలితం దక్కకపోవడంతో చివరకు కోర్టుకు లొంగిపోయారు.ఈ కేసులో కొంతకాలం వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగాఉన్నారు.ఆయన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనుచరులు కోర్టులో లొంగిపోయారు.

## వారం - వర్జ్యం

02-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.3.53
అశ్వని రా.8.47, అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.15-6.40
దు.ఉ.8.36-9.21,
2) రా.10.30-10.46
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం:** స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. ఉద్యోగులకు బదిలీలు. బంధువుల కలయిక.

**కర్కాటకం :** వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడతారు. నూతన పరిచయాలు కల్గుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు. అనుకున్న మొండి పనులలో చలనం ఏర్పడుతుంది.

**తుల:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి. విలువైన వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**కుంభం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్థులకు అనుకూలంగా వుంటుంది.ధనలాభం కల్గుతుంది.

**మీనం:** మీ ఆత్మగౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విధుల్లోకి ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాశం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతి నిధి:** గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌ను ప్రభుత్వం తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో రాష్ట్ర పోలీసులకు రావాల్సిన బకాయిలపై ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ ధర్నా చేసారు. దీంతో ఆయన క్రమశిఓణను ఉల్లంఘించారనే అభియోగంపై ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలిగించింది. ఆయన సంజాయిషీని సైతం అప్పటి ప్రభుత్వం స్పందించలేదనే అభియోగా లున్నాయి,. ఈ క్రమంలో తనకు తిరిగి విధుల్లో చేరేందుకు వీలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్ధిం చారు. దాంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు డీజీపీ విచారణ జరిపి, ఆయనకు ఉద్యోగ విధుల్లో చేరాలని ఆదేశించింది. తనకు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డీజీపీలకు ప్రకాశ్ ధన్యవాదాలు తెలిపారు.



## తిరుపతిలో హోటల్‌కు మళ్లీ బాంబు బెదరింపు

**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి కపిలతీర్థం కూడలికి సమీపంలోని ఓ హోటల్‌కు ఆర్‌డిఎక్స్‌తో పేల్చేస్తామంటూ బాంబుబెదిరింపు ఈ మెయిల్ రావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు హోటల్‌రాజ్‌పార్క్‌లో బాంబు పెట్టామనే బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి ఆదేశాలతో సిఐ, ఎస్ఐలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఆ హోటల్‌ను నిశితంగా తనిఖీ చేశారు. బాంబుస్క్వాడ్ బృం దాలతో విస్తృతంగా తనిఖీలు చేసి ఉత్తుత్తేగా తేల్చారు. తిరుపతిలో పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్త మయ్యారు.

## క్వాంటమ్ విప్లవంలో రాష్ట్రంలో 50 వేల మందికి అద్భుత అవకాశం!

**విజయవాడ,డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని క్వాంటమ్ టాలెంట్ హబ్‌గా తీర్చి దిద్దాలనే బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా 50వేల మందికి కంప్యూటింగ్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది. 'అమరావతి క్వాంటమ్ మిషన్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం డిసెంబరు 8న ప్రారంభం కానుంది. ఈ శిక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమెరికాకు చెందిన వైజర్ మరియు హైదరాబాద్ లోని కూ ్యబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కోర్సులు రాబోయే నాలుగేళ్ళపాటు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు, డిగ్రీలో గణితం, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ చదువుతున్నారు. అలాగే ఉద్యోగులు అధ్యాపకులను లక్ష్యంగా చేసుకుంది. కోర్సు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు ప్రధాన దశల్లో (ఫేజ్-1,ఫేజ్-2) నిర్వహించబడు తుంది. 'ఫేజ్-1(ఫౌండేషన్ కోర్సు) ఇది నాలుగు వారాల ప్రాథమిక శిక్షణ,ఏపీ విద్యార్థులకు ఫీజు కేవలంరూ.500 మాత్రమే. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగులకు వేర్వేరు ఫీజులు నిర్ణ యించారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలు,వివిధ రంగాలలో దాని అను వర్తనాలపై అవగాహన కల్పిస్తారు. 'ఫేజ్-2(అడ్వాన్స్‌డ్ కోర్సు) ఫేజ్-1లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 3,000 మందికి ఈ ఆరు వారాల అడ్వాన్స్‌డ్ కోర్సులో పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ దశలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ రూపొందిచడంపై దృష్టి సారిస్తారు.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సిఎం చంద్రబాబు ఆరా



### వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యారోగ్య శాఖ

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలు కుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని రిజుాళీ ద్వారా పరీక్షి ంచగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షి తమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపి వేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, ఆీని (రిజుాళీ) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షి స్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ దీలీబీవీ, ఎపిడెమియా లజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదే శించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా? అనేది విశ్లేషించాలని సూచిం చారు. గ్రామస్థులందరికీ సురక్షి తమైన మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవడంతో

# టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్

### ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు .వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండిదేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పో యాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించ డంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసాఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్

### రూ. 39 లక్షలు, 25 ఎటిఎం కార్డులు స్వాధీనం

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.** మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ హర్షద్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం రాయచోటిలో మీడియాకు వెల్లడించారు. పి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లెకు చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష ్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ,ఈడీ అధికారుల మంటూ బెదిరించారు, మీ మీద కేసు ఉంది అంటూ బెంజిమెన్‌ను ఫోన్ ద్వారా భయపెట్టారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడి యో కాల్‌లో ఉంచి మీ పాన్ కార్డు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసిన ఓ ముఠా 48 లక్షల రూపాయలు మోసం చేశారని దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ బెది రించారు. వెంటనే అమౌంటు పంపకపోతే పక్కనే ఉన్న మా పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారంటూ భయపెట్టి రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న బెంజిమెన్ మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తులో భాగంగా రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పఠాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ప్రజలకు ఎస్పీ హెచ్చరిడిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఇక్కడ లేదని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయటం, ఆన్‌లైన్‌లో డబ్బులు అడగటం ఉండదన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు.



## కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ ప్రారంభోత్సవం

**భారత్‌లో అతిపెద్ద క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జి**

**విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవా వార్త:** వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి సందర్శకులు రాక మరింత పెరగడంతో సరికొత్త హంగులతో నగర స్వాగతం పలుకుతుంది. దీనిలో భాగంగా కైలాసగిరి కొండపై నూత నంగా ఏర్పాటు చేసిన 50 మీటర్ల పొడవు కలిగిన క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జ్ ను వివిఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తదితరుల చేతుల మీదుగా సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందమైన విశాఖలో కైలాసగిరి ప్రాంతం సందర్శకులకు ఎంతో కనువిందు చేసే ముఖ్యమైన ప్రదేశమని, ఈ కైలాసగిరి అందాలను రెట్టింపు చేసేలా సుమారు ఏడు కోట్ల రూపాయలతో సముద్రమట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించడం జరిగిందన్నారు. గాలిలో తేలియాడే అనుభూతినిచ్చే ఈ గ్లాస్ బ్రిడ్జి నుంచి చూస్తే విశాఖ సాగర తీర అందాలు అందరినీ మైమరిపిస్తాయని వ్యాఖ్యానించారు.

# ఆంధ్రలో ప్రపంచంలోనే మెరుగైన పెన్షన్ పథకం

### - తిరుపతిలో పింఛన్‌ల పంపిణీలో మంత్రి అనగాని



**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలురకాలుగా లబ్ధిదారులకు అమలుచేస్తున్న ఫెన్షన్ పథకం ప్రపంచంలోనే మెరుగైన సంక్షేమంగా రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖల,తిరుపతి జిల్లా ఇన్‌చార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి పేదకుటుంబానికి నేరుగా వారి ఇంటికివెళ్ళి స్వయంగా ఫెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌అని ,దేశంలోనే ఆదర్శప్రాయమైన పథకంగా కూటమిప్రభుత్వం నిలిచిందన్నారు. మొదటితేదీన సోమవారం తిరుపతిలో పలురకాల లబ్ధిదారులకు ఫెన్షన్‌లను అందించేందుకు తిరుపతికి వచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు, నగరపాలక కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్‌రఘువాన్షీ, టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతియాదవ్, కూటమిపార్టీల నేతలతోకలసి కార్పొరేషన్ పరిధిలోని 48,49వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు నిబద్దతతో ఫెన్షన్ అందించడం పనితీరుకు నిదర్శనమన్నారు. దివ్యాంగులకు ఆరువేలరూపాయలు, డలయాసిస్ రోగులకు 10వేల రూపాయలు , పూర్తిగా మంచానికి పరిమితమైనవారికి 15వేల రూపాయలు ఫెన్షన్ అందించడం ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తిరుపతిజిల్లాలో ఒకనెలకు 2.62లక్షలమంది లబ్ధిదారులకు 113 కోట్ల రూపాయలు ఫెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.

## టిటిడిలో సర్వర్లు డౌన్! పనిచేయని ఆన్‌లైన్ టిక్కెట్ల లావాదేవీల కౌంటర్లు

**- ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీ**

**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో ఒక్కసారిగా సర్వర్లు డౌన్ కావడంతో సేవాటిక్కెట్లు జారీ కౌంటర్ల వద్ద సేవలూ ఆగిపోయాయి. దీంతో తిరుమలలోనిఎంబిసి ప్రాంతంలోని కౌంటర్‌ల వద్ద భక్తులుబారులుతీరారు. సోమవారం సాయంత్రం నుండి ఈ సమస్య తలెత్తింది, సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు,ఆర్జితసేవల టిక్కెట్లను ఎంబిసి ప్రాంతంలోని కౌంటర్ల వద్దనుండి భక్తులు పొందాల్సి ఉంటుంది. ఇక్కడ ఆన్‌లైన్‌లో లావాదేవీలు భక్తులు చేసి టిక్కెట్లు అందుకోవాలి.అయితే సోమవారం రాత్రి సర్వర్లు మొరాయించడంతో సేవాటిక్కెట్లకు లావాదేవీలు చేయడానికి ఆటంకం కలిగింది, రాత్రి 10గంటల వరకు సమస్య అలాగే ఎదురైంది. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఎంబిసి సిబ్బంది ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాల్సి వచ్చింది. దీంతో కొంతసమయం భక్తులు అసహనానికి గురయ్యారు.

## నాదనీరాజనంపై 700శ్లోకాలు గీతా పారాయణం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గీతా జయంతిసందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా సోమవారం గీతా పారాయణం చేశారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ఆధ్వర్యంలో 50మంది వేదపండితులు భగవద్గీతలోని 18 అధ్యాయాలలో 700శ్లోకాలను పారా యణం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని ఆధ్వర్యంలో జరిగింది.

# తిరుమల సమాచారం

## శ్రీరంగనాథస్వామికి టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు లోని ప్రముఖ వైష్ణవక్షేత్రం శ్రీరంగం రంగనాథస్వామికి సోమవారం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం ముందుకు ఆలయం వద్దకు చేరు కున్న ఛైర్మన్ నాయుడు దంపతులకు శ్రీరంగం ఆలయ సంయుక్త కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకుడు సుందరభట్టర్ సంప్రదాయంగా స్వాగతం పలికారు. స్వామివారి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్ళి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. 2006వ సంవత్సరం నుండి శ్రీరంగం ఆలయానికి కైశిక ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి పట్టువస్త్రాలు స మర్పిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్, తిరుమల ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి పి.మహేందర్‌రెడ్డి, సినీ హాస్యనటుడు గౌతంరాజు, సినీనటుడు కౌశల్‌మండా కుటుంబంతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎడతెరిపిలేని జడివాన..



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ ప్రభావంతో కలియుగ వైకుంఠం తిరుమలలో సోమవారం వేకువజామున నుండి జడివాన బలంగా కురుస్తోంది. వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా బలమైన తుంపరజల్లులతో పలకరిస్తు న్నాడు. ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది.కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వస్తోంది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.భక్తులు ఉదయం నుండేగదుల నుండి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది.కురుస్తున్న వర్షాలకుతిరుమలలోని ఐదు జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. వర్షపునీటితో మరో ఏడాదివరకు తాగునీటి సమస్య లేదని టిటిడి అధికారులు సమాచారం.

## టిటిడి పరిధిలోని ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానం

**- పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేయాలి : టిటిడి ఇఒ ఎకెసింఘాల్**



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్ఒపి)రూపొందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. వచ్చే సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. టిటిడిలోని పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేసేందుకు వీలుగా తగినంతమంది సిబ్బందితో కార్యాచరణ సిద్ధంచేయాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. అమరావతి వెంకటపాళెంలోని టిటిడి శ్రీవారి ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయంతోబాటు ఇకపై నిర్మించనున్న కల్యాణకట్ట, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు,ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ సింఘాల్ సమీక్షించారు. తిరుమల తరహాలో టిటిడిలోని అన్ని ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచిగా నాణ్యతతో అందించాలని ఇఒ ఆదేశించారు. అన్ని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకీ, అన్నప్రసాదాల తయారీకి పోటు సిబ్బందికి శిక్షణనివ్వాలన్నారు. ఈ విధానం పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. టిటిడిలో ఇంకా అన్యమతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్యకు నివేదిక తయారుచేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు,ఇతర ఆలయాలకు ఏఏ ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంతమంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. పోటువర్కర్ల స్థానంలో ముఖ్యపాచిక,పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయించిన మేరకు దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటువర్కర్ల పేర్లు మార్చే ప్రక్రియను పూర్తి చేయాలని ఇఒ సింఘాల్ స్పష్టం చేశారు. శ్రీనివాసకల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణం సమాచారం అందడం వల్ల ఎక్కువమంది పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారని ఇఒ చెప్పారు.


**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Rayapudi(V), Thullur (M), Amaravati - 522237, Andhra Pradesh

**E-Procurement Tender Notice**

APCRDA invites tenders for the following works.

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 40/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for DAIKIN VRV Air Conditioners installed in Buildings: 1, 3, 4 & 5 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.1,20,00,000/- |
| 2 | 41/MAU61-USIOHB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for the VOLTAS VRF Air Conditioners installed in Buildings: 2 & 6 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.50,00,000/- |

The bids can be downloaded on AP e-procurement portal from 03.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 18.12.2025 up to 15.00 Hrs, Technical bid opening 18.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

**E-Procurement Short Tender Notice**

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 3 | MAU61-USIOHB (OTH)/13/2025-HB Dt:01.12.2025. | "APCRDA-Replacement of the existing street light poles with decorative poles and smart LED luminaire with independent control system along Karakatta road from Kondaveeti vaagu to honble CM Residence and then along the road leading to Seed access road (E3 road). Providing new octagonal poles in the extent portion of seed access road and replacement of existing Luminaire with smart Luminaire upto E3-N9 junction"Estimate amount: Rs.5,32,00,000/- |

The bid can be downloaded on AP e-procurement portal from 02.12.2025 to 09.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 09.12.2025 up to 15.00 Hrs, Technical bid opening 09.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA

వార్త

మంచిగా ఉండాలనుకొని చెడును సమర్థించేకన్నా దాన్ని ఎదిరించి చెడ్డ కావడమే మేలు.

-టంగ్‌స్టన్

# ఊబకాయానికి ఉలుకెక్కువ!

దేశంలో ఊబకాయుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగిపోతోంది. ఏదో కనపడిందల్లా ఆబగా తినడం వల్ల, ఆకలికి ఓర్చుకోలేకుండా పరిమిత భోజనానికి అలవాటుపడకపోవడమూ, వారి జీవన శైలి ఇందుకు కారణాలన్న విషయం తెలిసిందే. ఈమధ్యనే ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఊబకాయంపై ప్రస్తావించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. భారతదేశంలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, 10 శాతం నూనె వాడకాన్ని తగ్గించాలని ప్రధాని సందేశం చర్చనీయాంశంగా మారింది. ఊబకాయ వ్యతిరేకోద్యమాన్ని ఆయనే సూచించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, ప్రధాని మోదీ 10 మంది ప్రముఖులను నామినేట్ చేసి వారు మరో 10 మందిని సూచిస్తే మంచిదని సూచించారు. ఈవిధంగా ప్రతి పదిమంది మరో పది మందిని, అలానే వారు మరో పది మందిని, నామినేట్ చేస్తూ ఊబకాయం ఎంత అనర్థమో అవగాహన కల్పించే ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఒక్క అడుగు ముందుకు కదిలిన దాఖలాలు లేవు. అధిక క్యాలరీలతో కూడిన ప్రాసెస్ చేయబడిన ఆహారం, చాక్లెట్, పాస్ట్‌ఫుడ్ తదితరాలు ఊబకాయానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. మానవ శరీరాన్ని సరైన పద్ధతిలో క్రియాశీలకంగా ఉంచుకోలేకపోవడమూ ఇందుకు కారణమే! బ్లూటూత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, టీవీలను తదేక దీక్షగా,క్షణం విరామం ఇవ్వకుండా నిరంతరం వినియోగిస్తుండడం వలన పరిస్థితి శారీరక శ్రమను తగ్గిస్తుంది.మూలకశక్తిని తక్కువగా శరీర బరువునుపెంచుతుంది. అలా వచ్చిన ఒళ్ళును తగ్గించుకోవాలన్నా కఠోర శ్రమ, పరిమిత ఆహారం, నియమానుసారం ఆహార స్వీకరణ చాలాముఖ్యం. కొంతమంది వ్యక్తులలో వంశపారం పర్యంగా లేదా హార్మోన్లలో మార్పులు, మానసిక ఒత్తిడి లేదా ఆందోళన అనేది ఎక్కువ ఆహారం తినడానికి కారణమవుతుంది. మధుమేహమేకాదు, గుండె జబ్బులు,క్యాన్సర్లతో పాటు ఊబకాయం కూడా భారతీయులకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. స్థూలకాయులకు ముందుగా చర్చించుకున్న మూడు జబ్బులతో పాటు హృద్రోగంకూడా కలవరపెడుతోంది. ఒక్కొక్కప్పుడు వైద్యానికి కాలాతీతమై కాయం కడతేరుతుంది. భారతదేశంలోనూ స్థూలకాయుల సంఖ్య తక్కువేం కాదని ఎన్నో సర్వేలు చెప్పచూశాయి. దేశంలో ఊబకాయం వలన రోగాలబారిన పడుతున్న 54శాతం మందిలో ఆహారపుటలవాట్లే వాళ్ళను పొట్టన బెట్టుకున్నాయని వైద్యులు తేల్చిపారేశారు. అయినా ఆదిలో కొందరు భయపడకపోయినా ఇప్పుడెందరో లావు తగ్గించుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు.దేశంలో టైప్ 2మధుమేహం, గర్భాశయ,కాలేయ, వక్షోజ క్యాన్సర్లు, గుండెజబ్బుల పీడితులే అధికంగా ఉన్నారు. ప్రముఖ వైద్య విజ్ఞాన పత్రిక 'లాన్సెట్ గత ఏడాది ప్రచురించిన 2022 నాటి సర్వేవిశేషాలు పరిశీలిస్తే ఐదు నుంచి 19 ఏళ్లలోపువారు 12మిలియన్ల మంది ఊబకాయంతో బాధ పడుతున్నారని అంచనా వేసింది. స్థూలకాయానికి తారతమ్యాలు, వయోభేదం వంటి మొహమాటాలు ఏమీ ఉండవు. అన్ని వయసులవారినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. గంటల కొద్దీ కూర్చుని పనిచేసే ఉద్యోగులు ఊబకాయం బారిన పడతారని వింటున్నాం. వారి జీవనశైలి గురించి కూడా చెప్పుకుంటున్నాం. ఎక్కువగా ఐటి ఉద్యోగులు ఒబేసిటీకి లోనవుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు. శరీరంలోకి చేరుతున్న క్యాలరీలకు, ఖర్చయ్యే క్యాలరీలకుమధ్య సమతుల్యత లేకపోవడం వల్లనే కొవ్వుశరీరంలో పేరుకుపోయి స్థూలకాయానికి దారితీస్తోందని శాస్త్రజ్ఞులు ఏనాడో చెప్పినా జనం పెడచెవిన పెట్టారు.ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కేవలం ఆహారపుటలవాట్లే కాదు. ఒత్తిడి, నిద్రలేమి, ఆందోళన, హార్మోన్ల అసమతుల్యత కూడా స్థూలకాయానికి హేతువులే! ప్రత్యేక విషయమేమిటంటే ఊబకాయులు సాధారణంగా ఆత్మన్యూనతకు, కుంగుబాటుకూలోనై బాహ్య ప్రపంచంలోకి రావడానికి సిగ్గరులుగా మారుతుంటారు. కొంతమంది ఇంతకు ముందు ఉన్న ఆరోగ్య కరమైన జీవనశైలిని విస్మరించి పీకల మీదకు తెచ్చుకుంటున్నారు. శరీరంలో ఒకసారి పేరుకుపోయిన కొవ్వు కరగడమంటే మాటలు కాదు. వ్యాయామంపైదృష్టి పెట్టడం ద్వారా కొంత బరువును తగ్గించుకోవచ్చు. ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు సన్నబడి ఊబకాయానికి సవాళ్లు విసిరారు. అదే మంచిదే. కానీ వారు అవలంబించిన వ్యాయామమేదో, వారు అంత సన్నగా ఎలా మారారో వారే స్వయంగా చెబితే వినాలని ఉంది.మనం అప్రయత్నంగా స్వీకరించే అధికక్యాలరీలతో కూడిన ఆహారం, ప్రాసెస్ చేయబడిన ఫుడ్,నూనె, చక్కెరలను ఆహార మెనూ నుండి దూరంపెట్టాలి. నూనెవాడకాన్ని తగ్గించేందుకు ప్రధాని మానవాళిని ప్రేరేపిస్తున్నారంటే దాని వల్ల ఉభయ తారకంగా ఉండే ప్రయోజనాలున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, తక్కువ నూనె వాడేఆహారాలు తినడంవల్ల ఊబకాయాన్ని నివారించవచ్చని ఆయనసూచిస్తున్నారు.ప్రజారోగ్యం గురించి చర్చ లేవదీయడం ఆహ్వానించదగినదే. కొందరైనా అప్రమత్తమోతారు.లేకుంటేఏవో ఖరీదైన మందులకు భ్రమపడి ఏనుగులా ఉన్నవాడు,పీనుగులా తయారౌతాడండి కొన్నిఅనుభవాలుచెబుతున్నాయి. బేరియాట్రిక్ సర్జరీల సంగతి తెలిసిందే. ఈ రీత్యాఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడంద్వారా ఊబకాయాన్ని నియంత్రించడం సాధ్యమేనన్న ఉద్దేశ్యం హ్వానించదగినదే!

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి కాల్టన్

# ప్రజావాక్కు



## మూఢ నమ్మకాలు నశించాలి

ఈమధ్య ఓగృహానికి శంకుస్థాపనకువిచ్చేసిన ఓ సామాన్య గృహస్తుడు తన తల్లితోరాగా దానిని తనసమక్షంలో నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు గారు విచ్చేసారు. ప్రారంభోత్సవానికి కొబ్బరికాయ కొట్టడానికి ఆ సామాన్యుని భార్యను ఆదేశించగా ఆమె నిండు గర్భవతి కావడంవలన రాలేకపోయిందని చెప్పగా అక్కడే ఉన్నఅతని తల్లిని ఆపూజా కార్యక్రమానికి పిలువగా ఆమె తాను వితంతువని నిరాకరించింది. అప్పుడు మంత్రి వరేర్యులుకల్పించుకుని ఆమె చేతే కార్యక్రమం నిర్వహింపజేసారు.వితంతువులను అపశకునంగా ఏ సందర్భంలోనూ చూడకూడదని వారిని అందరిలాగే గౌరవంగా చూడాలని మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలని మంత్రి గారు తెలియజేసారు. మూఢ నమ్మకాలు నశించాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## వణికిస్తున్న టీబీ

ప్రపంచాన్ని ఇప్పటికీ వణికిస్తున్న ప్రాణాంతక అంటువ్యాధుల్లో క్షయ(టీబీ) ఒకటి. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా విడుదల చేసినగ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ రిపోర్ట్ 2025 ప్రకారం,2024లో ప్రపంచవ్యాప్తంగా1.07కోట్ల కేసులు, 12లక్షలకుపైగా మరణాలు నమోదయ్యాయి. ప్రపంచంలోని మొత్తం టీబీ కేసుల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండటం అత్యంత ఆందోళనకరం. 2025నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చాలన్న లక్ష్యం ఎందుకు ఇంకా దూరంలోనే ఉందనే ప్రశ్నసహజం.భారత్‌లో టీబీ నిర్మూలనకు ప్రధానఆటంకం వ్యాధి నిర్ధారణలో జాప్యం. లక్షణాలున్నా పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల అనేక కేసులు బయటపడకపోవడం, అంతరంగా వ్యాప్తి చెందుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మూడో ప్రపంచ యుద్ధం!

2030లోగారష్యా, నాటోకూటమితో యుద్ధానికి సన్నద్ధం కావాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టో హెచ్చరిక జారీచేశాడు.ఇరాన్,పాకిస్థాన్, స్వీడన్, ఐర్లాండ్ దేశాలను శత్రుదేశాలుగా గుర్తిస్తున్నామని ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు. రష్యా నాటో మీద, ఇజ్రాయిల్ ఇరాన్ మీద, చైనా తైవాన్ మీద దాడి చేస్తేమూడో ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం ఉంది.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

## ఫ్యాషన్ ప్రపంచానికి జిల్లాల వెలుగు

తెలంగాణలోని చందూరు ప్రాంతం చారిత్రకమైన చేతి నేస్తాల్లో ప్రసిద్ధిపొందిన ప్రాంతం.అక్కడి వీవర్లు తరతరాలుగా వస్త్రోత్పత్తిని తమ వృత్తిగా కొనసాగిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించడమే కాకుండా కొత్త ధోరణులను స్వీకరించే సామర్థ్యాన్ని ప్రతిస్ఫూరింపజేస్తున్నారు. తాజాగా చందూరు వీవర్లు రూపొందించిన వినూత్న డిజైన్లు, ఆధునిక రంగుల సమన్వయం, ప్రత్యేకమైన మగ్గనిర్మాణం దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో ప్రజలు చేతి నేస్తాలపై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని చందూరు వీవర్లు సద్వినియోగం చేసుకుంటూ సంప్రదాయ పట్టు, కాటన్ చీరలకు ఆధునిక శైలి జోడించారు. ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా లైట్‌వెయిట్ ఫ్యాబ్రిక్స్, జ్యామితీయ నమూనాలు,సాఫ్ట్‌కలర్ కాంబినేషన్లు వినియోగించి ప్రత్యేకమైన వస్త్రాలు తయారు చేస్తున్నారు. వీరి చేతిపనిలో కనిపించే నైపుణ్యం, నూలుజాడల మధ్య ఉండే కచ్చితత్వం, రంగుల సమతుల్యత – ఇవన్నీ ప్రపంచ స్థాయి డిజైనర్లను కూడా ఆకర్షిస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఖంగు తింటున్న సర్పంచ్ అభ్యర్థులు

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్న పాలకులను ప్రజలు ఎన్నుకుంటున్న ప్రజా సమస్యలు మాత్రం మారడం లేదు. ప్రతిఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఆ గ్రామంలో ప్రజలకుమౌలిక సదుపాయాలు కల్పనలో సర్పంచులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలకుప్రభుత్వం సిగ్నల్ఇవ్వడంతో పోటీ చేసే అభ్యర్థులపై ఆయా గ్రామంలో ప్రజలు ఖంగు తింటున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు,చట్టాలు, చట్టసభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలుఅప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి. అప్పుడే శాంతియుత స్వతంత్ర దేశంగా ఉంటుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కులగణనపై ఇంత దుష్ప్రచారమెందుకు!

**బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహర ణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్స రంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సి నఅవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

కులగణనకు ఆమోదం తెలిపిన కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల కొంతమంది వ్యక్తులు కులగణన వలన కులతత్వతం పెరుగుతుందనే వాదనలను ముందుకు తీసుకువస్తున్నారు. కులగణన కోరుకుంటున్న వారెవ్వరూ కులపునాదులపై జాతిని నిర్మించాలని కోరుకోవడం లేదు. 75 సంవత్సరాలుగా కొనసాగుతున్న రెండు మూడు కులాల పాలనా ఆధిపత్యాన్ని నివారించి, సమాజంలో అన్ని వర్గాలకు పాలనతోపాటు ప్రకృతివనరుల పంపిణీలో భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటున్నారు. నిజానికి స్వాతంత్ర్యం లభించిన వాటి నుంచి నేటి వరకు అగ్రవర్ణ పునాదులపైనే భారతదేశ పాలన కొనసాగుతోంది. దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా మూడు నాలుగు కులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ గుర్తుకురాని కులతత్వం కేవలం కులగణన చేయడంవల్ల ప్రజలలో కులతత్వం పెరుగుతుందని ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కులగణన చేయడం వల్ల 'ప్రజాస్వామ్యం పలుచన' అవుతుందని కొంతమంది మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. దేశ జనాభాలో కనీసం 10 శాతం కూడా లేని మూడు నాలుగు కులాలకు చెందినవారు, 90 శాతం ప్రజలకు అధికారం, వనరులు అందకుండా చేయడం 'చిక్కనైన ప్రజాస్వామ్యం' ఎలా అవుతుందో అర్థం కావడం లేదు. లెజిస్లేచర్ (చట్ట సభలు), కార్యనిర్వాహణ (ఎగ్జిక్యూటీవ్), న్యాయ (జుడిష్యరీ) వ్యవస్థలతో కూడినదే ప్రజాస్వామ్యం మొత్తం 543 లోక్‌సభ స్థానాలలో బీసీ వర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యుల సంఖ్య 26శాతం దాటలేదు. 18వ లోక్‌సభ(ప్రస్తుత)లో ఒబీసీల సంఖ్య 140 నుంచి 145 మంది మాత్రమే ఇక సివిల్ సర్వీసులలో, వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేసే ఉన్నత ఉద్యోగాలలో సమాజంలో 52 శాతం (మండల కమిషన్ నివేదిక ప్రకారం) కలిగిన బీసీ కులాల వాటా 20 శాతం మించలేదు. న్యాయవ్యవస్థకు వస్తే భారత దేశంలో వున్న మొత్తం 25 రాష్ట్ర హైకోర్టులలో 2018, జులైనాటికి మొత్తం జడ్జీల సంఖ్య 1125, వీరిలో ఒబీసీల సంఖ్య కేవలం 93మంది, ఎస్సీలు 25, ఎసిటి 17 మంది మాత్రమే. ఇక సుప్రీం కోర్టులో పనిచేస్తోన్న మొత్తం జడ్జీల సంఖ్య34, వీరిలో ఒబీసీ సామాజికవర్గానికి చెందినవారు కేవలంఒకరు మాత్రమే. ఈ విషయాలను ఇటీవల రాజ్యసభలో సిపిఎం సభ్యులు జాన్ బిటాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ ప్రకటించింది. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటీవ్, జుడిష్యరీలను మూడు స్తంభాలుగా, మీడియాను నాలుగో స్తంభంగా పేర్కొంటారు. ఇక మీడియా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో బడుగుల వాటా ఎంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కులగణన వల్ల ప్రజలలో కులాల దృష్టి పెరుగుతుందని వ్యాసంలో ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు కులమే ప్రధాన పాత్ర వహించడం జగమెరిగిన సత్యం. వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో కులం తొలి ప్రాధాన్యత. ఆ తర్వాత ప్రాధాన్యం ఆర్థిక వనరులు. వీటికి ఆయా పార్టీలు పెట్టిన ముద్దుపేరుగెలుపు గుర్రాలు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 4 శాతం జనాభా కలిగిన కమ్మ సామాజిక వర్గం నుంచి 36 మంది శాసన సభ్యులు, 5 శాతం వున్న రెడ్డి సామాజిక వర్గం



నుంచి 32 మంది, 10 శాతం జనాభా కలిగిన కాపుల నుంచి 18 మంది శాసన సభ్యులు, 0.6 శాతం జనాభా కలిగిన క్షత్రియ సామాజిక వర్గంనుంచి ఏడుగురు,4 శాతం జనాభా కలిగిన వైశ్య, బ్రాహ్మణ వంటి ఇతర ఒసి కులాల నుంచి 4శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఎస్సి, ఎస్టీలకు రాజ్యాంగ రక్షణ వుండటం వల్ల వారి జనాభా నిష్పత్తి ప్రకారం 29మంది ఎస్సీలు, ఎడుగురు ఎస్టీ శాసన సభ్యులు వున్నారు. ఇక 52 శాతం జనాభా కలిగిన బీసీ కులాలకు సంబంధించి కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యమైన రాజకీయ పార్టీలకు తమని లౌకిక పార్టీలని,బీసీల పార్టీలని చెప్పుకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ తరపున కమ్మేతరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ తరపు రెడ్డేతరులు, ఒకవేళ జనసేన అధికారంలోకి వస్తే కాపేతర సామాజిక వర్గాలను ముఖ్యమంత్రులు కాగలరా? పాము ఎన్ని మెలికలు తిరిగినా పుట్టలోకి వెళ్లే సమయంలో సాఫీగానే వెళ్లినట్టుగా రాజకీయపార్టీ నేతల ఎన్నికలకు ముందు బీసీలకు అత్యంత ప్రాధాన్యత, బీసీలకు ప్రత్యేక బడ్జెట్టు అంటూ కబుర్లు చెప్పినా చివరకు వచ్చే సరికి మొత్తం జనాభాలో 10 శాతం కూడా లేని అధిపత్యాల కులాలదే ఆధిపత్యం అవుతుంది. అందువల్ల కులగణన వల్ల కొత్తగా ప్రజలలో కులాలపై దృష్టిపెరగడం అంటూ ఏమీవుండదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్న దశాబ్దాలు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో కుమ్మరి, కమ్మరి, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, గంగిరెద్దుల వంటి అత్యంత వెనుకబడిన కులాలు ఇప్పటి వరకు చట్టసభల మెట్టుఎక్కలేదు. బండ, మొండి, కాటిపాల, పెరిక ముక్కుల, దాసరి, బుడబుక్కల, పిచ్చికుంట్ల, పాముల, దమ్మలి, ఉప్పర, గౌడజెట్టి, కాకిపడగల, అద్దపు సింగులు, గౌడజెట్టీలు వంటి దాదాపు 96కులాలకు అధికారం అంటే, ఏమిటో కూడా తెలియదు. ఊరిలో జీవించే ఈకులాల సంగతి ఎలావున్నప్పటికీ సంచారజీవనం,యాచన వృత్తి కలిగిన వారికి ఆధార కార్డులు,బియ్యం కార్డులు కూడ లేకుండా ఊరిబయట గుడిసెలలో జీవిస్తున్నారు. ఇటువంటి వారిని కనీసం పౌరులుగా గుర్తించాలన్న కులగణన చేయడం అనివార్యం.ఒబిసి కులాల కేటగిరీల డివిజన్కు సంబంధించి కేంద్రప్రభుత్వం నియమించిన జస్టిస్ రోహిణి కమీషన్ ఇటువంటి సంచార, విముక్తి కులాల గురించే ప్రధానం నివేదికలో ప్రస్తావించారు. కులగణనతోపాటు ఈ నివేదికను కూడా బహిర్గత పర్చాల్సిన అవసరం వుంది. కులగణన చేపడితే ఒక ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే ఏవో ఘోరాలు జరిగిపోతాయనే భావనకూడా వ్యక్తంచేశారు. ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే తమ జనాభా నిష్పత్తి కంటే అత్యధికంగా అధికారం అనుభవిస్తున్న వర్గాల నుంచి అధికారం చేజారిపోవడం మినహా ఏమీ జరగదు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు ప్రతి 10ఏళ్లకు జనాభాగణనతో పాటు షెడ్యూల్‌కులాల,షెడ్యూల్ తెగల జనాభా గణన జరుగుతూనే వుంది. వారికి కేటాయించిన సీట్లు వారు పొందడం మినహా అదనంగా ఒక్క స్థానం కూడా పొందడం లేదు. అయినా బడుగువర్గాలకు చెందిన వారు అన్ని సీట్లు మాకే కావాలని కోరడం లేదు, "మేకెంతో మా కంత" అనే నినాదంతో తమ జనాభా నిష్పత్తి ప్రకారం తమకు చట్టసభలలో స్థానాలు కావాలని మాత్రమే కోరుతున్నారు. సంక్షేమం పేరిట బడుగులకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్లరూపాయలు వృధాచేస్తోందనే భావనలో అధిపత్య కులాలకు చెందినవారు వుంటారు. బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహరణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్సరంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సి నఅవసరం వుంది. •

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న బాల కార్మిక వ్యవస్థలు

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టి పీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్లు బలవంతపు శ్రమ, 22మిలియన్లు బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒకవ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం2025 ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏటా 02 డిసెంబర్ రోజు'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)' పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి. దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లూనుకొని ఉన్నది. భారత్‌లో 3కోట్లబానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వతగుర్తులు కూడా వేసే విషసంస్కృతి అమలైంది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది.రుణబంధన వ్యవస్థ, వెట్టిచాకిరి, శ్రమ దోపిడీ,బలవంతపు పెళ్లిళ్లు ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం,సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బట్టీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది. బానిసత్వ దురాచారం నేర సమానం,ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒకవైపు, ఆకలికేకలు మరోవైపు వినిపిస్తూనే ఉన్నాయి.బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే,బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొందపెట్టని ప్రగతి నిరర్థకం.బానిసత్వాన్ని పోషిస్తున్న పౌరసమాజం మానవ విలువలను మంటగలుపుతున్నాయి. •

# చర్చించి పరిష్కరించడమే ప్రజాస్వామ్య సూత్రం



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యంలో చర్చలు అత్యం త ప్రాధాన్యతను సంతరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులే కాదు ఇంగితజ్ఞానం ఉన్న ప్రతి వ్యక్తీ నమ్ముతాడు. దురదృష్ట వశాత్తు ప్రస్తుతం డిబేట్లు అంటే చర్చలు అటు చట్టసభలలోనూ ఇటు టివీల్లాంటి దృశ్యసాధనాల్లోనూ నిరర్థకంగా తయారవుతున్నాయి. అర్థవంతమైన పరిష్కారాలు ప్రతిపాదించి వీక్షకులకు రోజువారీ సమస్యల పైనా, ప్రభుత్వాలూ, ప్రతిపక్షాలూ వ్యవహరించే తీరుపైనా నిర్ణ యాల ప్రభావాలపైనా సమగ్రమైన విషయాలు అందించడానికి బదులు, గొడవలూ కొండొకచో పోట్లాటలుగంపగుత్తుగా ఇచ్చే వ్యవస్థలుగా మారాయి. సోషల్ మీడియా సరేసరి! వాళ్ళ సబ్జెక్టుకు పెట్టే హెడ్డింగ్ కూడా చూపించే కార్యక్రమానికీ పొంతనలేకపోగా, అసలు లింక్ అనేదే లేక పోవటం హాస్యాస్పదంగా మారుతున్నది. కామెడీ కోసమే ఇలాంటివి చూసే పరిస్థితులు క్రమేపీ హద్దులు దాటుతున్నాయి. డైలాగ్, డిబేట్, డిస్కషన్ అన్నీ చర్చల్లో పాల్గొనేవారి చేతుల్లో చావుదెబ్బలు తింటున్నాయి. వాయిలెంట్ సినిమాల కంటే ఛానెళ్లు,గొప్పగొప్ప వ్యవస్థ ఛానెళ్లు కూడా తలా తోకా లేని, అర్థంపర్థం లేని, అవసరం లేని, కార్యక్రమాలు ప్రసారం చేస్తూ (సరదాగా చెప్పుకోవాలంటే) వీక్షకులకు మానసిక వ్యధను కలిగిస్తున్నారు.చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన స్థితిని ఎవరన్నా చెప్పినా, హాస్యోక్తిగా కొట్టి పారేయటం తగదు. ప్రభుత్వాలు తప్పకచర్యలు తీసుకోక తప్పదు. శ్రుతిమించిన రాగం,అపస్వరాల విజృంభణతో నానాయాగీ చేస్తున్న మాటనిజం! ఈ మధ్య ఎవరైనా హేతుబద్ధంగా చర్చల్లో పాల్గొనటానికి ప్రయత్నిస్తే హాహాకారాలు చేసే ఎదుటి డిబేటర్ పరిహాసపూర్వకంగా నవ్వటమే కాదు, కాసేపటికి బాల్లే ఆపు!పిచ్చిమాటలు కొనసాగిస్తే. తిట్ల దండకంప్రారంభిస్తాడు. బుద్ధిమంతుడు నివ్వెరపోయి, తలతిరిగి మరోమాటలేకుండా తలొంచుకొని డిబేట్ అయ్యేంతవరకూ నోరువిప్పడు.యాంకర్ కూడా అతన్ని మురికికూపంలోకి లాగేప్రయత్నంచేయడు, యాంకర్ అప్పటికే అందులో నిండా మునిగి ఉన్నాడు కనుక. ఆ వ్యకినతరువాత ఏ ఛానెల్‌లోనూ డిబేట్లలోనూ కనపడలేదు! బుద్ధిజీవులు హమ్మయ్య ఊ అని ఊపిరిపీల్చుకున్నారు!అతని నిష్క్రమణ అతనికే మేలు చేస్తుంది కాబట్టి! అవసరాన్ని మించిన హైరానా ఎందుకోసం ఈ డిబేటర్లకూ, డిస్కషన్ దారులకు అని సామాన్యుడు తలపోస్తాడు కానీ తలపండిన వారికే తెలియదు అందులోని మర్మం! తెలిసిన ఒక డిబేటర్‌ను అసలు రహస్యమేమిటో తెలుసుకుందామని అడిగినప్పుడు నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా? అని పాత సినిమా పాతాళాభైరవిలో కథానాయకుడిలా అడిగాడు, అడిగినవాడు మాట్లాడలేదు. ఎందుకైనా అతగాడి విరుపులకు, మెరుపులకూ వింత వింత శబ్దాలకు భయపడి నిశ్శబ్దాన్ని ఆశ్రయించి మౌనవ్రతాన్ని సాగించాడు. మౌనవ్రతాన్ని గర్వంగా స్వీకరించిన డిబేటర్ గొంతు సవరించుకొని ఆయన డిబేట్‌లో ధరించే వీరావతార రహస్యాన్ని సెలవిచ్చాడు. అఫెన్స్ బెస్ట్ డిఫెన్స్ ఎదుటి వాడు నా ప్రతిపక్ష పార్టీ వాడు, మొదట్లోనే మాటల్లో ఫెడీల్ మని మనం చరవకపోతే మనల్ని మరుక్షణమే చానబాదుతాడు. పాత రోజుల్లో డిబేట్లు ఊరేసిన మగాయాల్లాంటివి. ఎప్పుడో గాని మాగి రుచికెక్కవు! ఇప్పటి డిబేట్లు గుంటూరు మిరపకాయల్లాంటివి. నాలుక కొరకగానే రాలిపడిపోవాలి.మాటరాకుండా ప్రత్యర్థి గుడ్లు తేలేయ్యాలి. ఘాటు డిబేట్ రహస్యం అదే. హైపిచ్‌లో సందేశాన్ని ఇచ్చాడు. సీరియస్‌గా విషయం విశ్లేషణకు వస్తే సమాజాన్ని రెండుగా చీల్చేందుకు అన్ని వ్యవస్థలూ పని చేస్తున్నాయా అన్న సందేహం కలగక మానదు. మార్పు సహజం అని మంచి చెడులు ఆలోచించే వ్యక్తులు ఇంతకు మునుపు అనుకొనేవారు కానీ ప్రస్తుతం మార్పు స్వార్థంతో కూడుకున్నదిగా కనిపిస్తున్నది. వ్యక్తి స్వార్థం తాను పనిచేసే పార్టీ స్వార్థం ( రాజకీయాల్లో ఉంటే) ఉద్యోగంలో ఉంటే ఆ వ్యవస్థ స్వార్థంగా ప్రస్తుత మార్పు సూత్రాన్ని అన్వయించుకోక తప్పదు. అందుకనే ఇవ్వాళ చర్చల్లో పాల్గొనేవారు ఒకే రకమైన కోపాన్ని అసహనాన్ని తాను వ్యతిరేకించే పార్టీ మీదనో, వ్యక్తి మీదనో ప్రదర్శించినా, తాను పార్టీ మారితే అదే రకమైన వ్యతిరేకతను, అసహనాన్ని అదే మోతాదులో తన పాతపార్టీపైన కూడా ప్రదర్శించే నేర్పు ఉండాలి అని అతనూ అనుకుంటాడు. అతన్నికొత్తగా చేరుకున్న పార్టీ అనుకుంటున్నది. సీసాలు మారినా, సీసాల రంగు మారినా పాత రసాన్ని నింపటమే చేయాల్సిన కర్తవ్యం. ప్రస్తుత సమాజంలో నీవు అటో ఇటో ఉండక తప్పటం లేదు. మరోవిధంగా ఆలోచించే వారికి మరోమార్గంలేక మౌనంగా ఉండక తప్పటం లేదు. న్యూట్రల్‌గా ఉంటూ న్యూటాలిటీని సమర్థించ ప్రయత్నించటం అసాధారణ చర్యగా, ధైర్యంతో కూడుకున్నపనిగా శ్లాఘించకతప్పదు. అలాంటి వారికి సహకారం,సహాయం, దాదాపు దుర్లభం. కులం, మతం, ప్రాంతం, పార్టీ, సమర్థించుకోవటంవిధిగాపెట్టుకున్న ఈనవ సమాజంలో మంచి చెడుల బేరీజుకు విలువలేనట్లు కనిపిస్తున్నది. విలువల కంటే చర్చల్లో విరుపులు మెరుపులకే విలువనిస్తున్నారు. వాదనలు సమాజాన్ని చీల్చటానికే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చెన్నై హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న జస్టిస్ ఆనంద్ వేంకటేష్ ఒక పేపర్‌లో సమాజంలో పడిపోతున్న గౌరవాన్ని ఓపెన్ డైలాగ్‌ను తిరిగి తెచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలని రాయటం, అదీ ఉద్యోగంలో ఉంటే ఆ విలువైనమాటలు చెప్పటం చాలాసంతోషంతో పాటు, బాధ్యతను గుర్తుకు తెచ్చింది. వారే జే గార్ ఫీల్డ్ అనే ఫిలాసఫర్ హ్యారికను కూడా ఆవ్యాసంలో ప్రస్తావించారు. ఈ విధంగా సమాజం రెండుగా చీల్చటం మంచిది కాదని, అట్లాంటి చీలిక అన్నివైపులా ఆలోచనను పెంపొందించే ప్రక్రియను పూర్తిగా నాశనం చేసి, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆహెచ్చరికను ఉటంకించారు. అలాంటి అరమరికల్లేని, వినయంతో కూడిన మాటలతో ప్రత్యర్థులను సమానస్థాయిలో తోటిమానవులుగా శత్రువులుగా కాకుండా చర్చల ద్వారా సంభాషణల ద్వారా సంబంధం ఏర్పరుచుకోగలుగుతే ఆ చీలికను పోగొట్టి సమాజాన్ని ఒకటిగా చేయొచ్చు అని జేగార్ ఫీల్డ్ అభిప్రాయపడ్డారు. వాదనల ద్వారా, ఆవేశకావేషాల ద్వారా సమాజానికి మేలు జరగదు.ప్రజాస్వామ్యంలో చర్చలూ, వాదనలు అవసరమే కానీ ఆవాదనలూ, ఆవేశాలూ,సమాజాన్ని నిలువునా చీల్చడానికి కానేకాదు. ఆ ఎరుక ప్రతివారికీ ముఖ్యంగా ప్రజాప్రతినిధులకూ,రాజకీయ నాయకులకూ ఉండకతప్పదు. 'నేను గౌరవ ప్రదంగా నా అంగీకారాన్ని తెల్పుతున్నాను' నేను నీతో విబేధించినా,నీ అభిప్రాయాన్ని గౌరవిస్తాను అన్న ఏకైక సిద్ధాంతం మీద ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్య మనుగడనే దెబ్బతీసే వాదనలూ,చర్యలూ ఎందుకు? వ్యక్తి, వ్యవస్థల, పార్టీల స్వార్థానికా? కానేకాదు.ప్రజాప్రయోజనానికి అందరి అభిప్రాయాలవసరం.అభిప్రాయాలు వ్యక్తపర్చటానికే చర్చలూ!వానదలూఅవసరం.బంధాలు తెంపుకోటానికి కాదు. •

# శ్రీలంకను కుదిపేసిన 'దిత్వా'

## 334కు పెరిగిన మృతులు, 370 మంది గల్లంతు



**కొలంబో, డిసెంబరు 1:** దిత్వా తుఫాన్ శ్రీలంకను కుదిపేస్తున్నది. ఇళ్లు కూలిపోవడం, పట్టణాలు జలమయమవడం, కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్డు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం ఆదివారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. 334 మంది మరణించగా, 370 మంది ఆచూకీ గల్లంతయింది.

ఈ సంక్షోభ సమయంలో భారతదేశం 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో సహాయప డుతున్నది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), భారత వాయుసేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి. భారత ప్రభుత్వం శ్రీలంకకు 21 టన్నుల మానవతా సాయాన్ని అందజేసింది. విశాఖపట్నం నుంచి బయల్దేరిన ఐఎన్ఎస్ సుకన్య త్వరలోనే మరింత మానవతా సాయాన్ని అందించబోతున్నది. కాగా, దిత్వా తుఫాన్ తీవ్ర వాయుగుండంగా బలహీనపడిందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తుఫాన్ కారణంగా తమిళనాడులో ముగ్గురు మృతి చెందారు.

**ఇండొనేసియాలో 442కు చేరిన మృతుల సంఖ్య**

**సుమత్ర:** సెనార్ తుఫాన్‌తో ఇండోనేసియా అతలాకులమైంది. ఆ తుఫాన్ వల్ల సుమారు 442 మంది మరణించారు. భారీ వరదలు పెను నష్టాన్ని కలిగించాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. థాయ్‌లాండ్, మలేసియాలో కూడా విధ్వంసం జరిగింది. థాయ్‌లో సుమారు 170 మంది మరణించారు. సైనార్ తుఫాన్‌తో దెబ్బతిన్న ఇండోనేసియాలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. సుమత్ర దీవుల్లో నష్టం భారీగా ఉన్నది. వేలాది మందికి ఆహారం అందడం లేదు. కొన్ని చోట్ల వరదల వల్ల బిల్డింగ్, ఇళ్లు కొట్టుకుపోయాయి. ఫిలిప్పీన్స్, శ్రీలంకతో పాటు దక్షిణాసియా దేశాల్లో వచ్చిన తుఫాన్ల వల్ల ఈ నెలలోనే 900 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.

కేవలం నార్త్ సుమత్ర దీవుల్లో వరదల వల్ల సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది గల్లంతయ్యారు. డ్యామేజ్ చాలా తీవ్రంగా ఉన్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ కూడా అందడం లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహారం కోసం అలమటిస్తున్నారు. సైనార్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవ్ సుబియాంటో పర్యటిస్తున్నారు.



# బంగ్లా రైఫిల్స్ తిరుగుబాటు వెనుక మాజీ ప్రధాని హసీనా!

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష వేసిన విషయం తెలిసిందే. కాగా 16 యేళ్ల క్రితం బంగ్లాదేశ్‌లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక హసీనా ఉన్నట్లు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్న కమిషన్ తాజాగా ఆరోపించింది. నాడు హసీనానే స్వయంగా తిరుగుబాటుకు ఆదేశించారని విచారణ తేలినట్లు పేర్కొంది. 2009లో జరిగిన ఈ తిరుగుబాటు సమయంలో బంగ్లా ఆర్మీని బలహీనపర్చేందుకు భారత్ యత్నించిందని కమిషన్ ఆరోపించింది. దీనిపై ఆంగ్లపత్రిక ఎఎఫ్‌పి వెలువరించిన కథనాన్ని కమిషన్ ప్రస్తావించింది. హసీనా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత.. 2009లో బంగ్లాలో జరిగిన రెండు రోజుల తిరుగుబాటులో అగ్రసైనిక అధికారులతో సహా 74 మంది మరణించారు. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన తర్వాత అనంతరం ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఓ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తిరుగుబాటుపై విచారణ చేసిన కమిషన్ తాజాగా తన నివేదికను విడుదల చేసింది. అందులో హసీనాపై ఆరోపణలు చేసింది. అప్పటి అవామీ లీగ్ ప్రభుత్వ నేతలు కూడా తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పేర్కొంది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపి ఫజ్లే నూర్ తపోష్ దీనిని ముందుండి నడిపించినట్లు వెల్లడించింది. ఆ సమయంలో జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది.

**భారత్‌పై ఆరోపణలు:** రైఫిల్స్ తిరుగుబాటు సమయంలో హసీనాకు మద్దతుగా నిలిచిన భారత్.. బంగ్లాలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నించినట్లు కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ సమయంలో 921మంది భారతీయులు ఢాకాకు వచ్చారని వారిలో 67మంది ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ తెలియరాలేదని పేర్కొంది. వీటిపై భారత్ ఇంకా స్పందించలేదు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్‌హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది.



## కేరళ సిఎంకు ఇడి షాక్

### 'ఫెమా' ఉల్లంఘన కేసు

**తిరువనంతపురం, డిసెంబరు 1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గట్టి షాకిచ్చింది. విజయన్‌తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్‌బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహారించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఐఎఫ్‌బీ కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఐఎఫ్‌బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# ప్రజాగళం వినిపించడం డ్రామానా?

### ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

### చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్

### ప్రధాని విమర్శలపై వ్యాఖ్యానించడానికి రాహుల్ నిరాకరణ




**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రామాలు వద్దు అంటూ ప్రధాని చేసిన కామెంట్స్‌ను కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ తప్పుబట్టారు. ప్రజల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందంటూ ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై చర్చ లేకపోతే పార్లమెంట్ ఎందుకని నిలదీశారు. ప్రజల సమస్యలపై చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే అని కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ వద్ద ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రధాని మోడీ వ్యాఖ్యలను తప్పుపడుతూ, ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడమే పార్లమెంట్ పని అని దాన్ని నాటకం అనడం సరికాదని విమర్శించారు.


దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా ఉన్న చాలా పెద్ద సమస్యలు ఉన్నాయని ప్రియాంకా గాంధీ వివరించారు. ఈ సమావేశాల్లో ఈ సమస్యల గురించి చర్చిద్దామని పేర్కొన్నారు. ఇది డ్రామా కాదని ముఖ్యమైన అంశాలను లేవనెత్తి మాట్లాడటం నాటకం కాదని తేల్చి చెప్పారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించేందుకు అనుమతి ఇవ్వకపోవడమే నాటకమని ప్రియాంకా గాంధీ మండిపడ్డారు. ఇక ప్రధాని మోడీ విమర్శలపై వ్యాఖ్యానించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు.

# పోటాపోటీ ఉచితాలు ఆర్థికవ్యవస్థకు ప్రమాదం

### ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. ఒక ఆంగ్లపత్రికలో రాసిన వ్యాసంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.



## కరవడానికి మనుషులు పార్లమెంట్‌లోనే ఉన్నారు..

### కుక్కపిల్లతో వచ్చిన రేణుక కామెంట్స్ వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంట్ సమావేశాలకు ఒక కుక్కపిల్లతో రావడం తీవ్ర చర్చనీయాంశం అయింది. కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు రేణుకా చౌదరి ఈ ఉదయం పార్లమెంట్‌కు వచ్చారు. ఆమె వెంట కారులో ఒక కుక్కపిల్ల ఉండటంతో అందరూ ఆశ్చర్యపోయారు. అయితే, దానిని వెంటనే తన కారులోనే ఇంటికి పంపించేశారు. ఈ విషయంపై మీడియా ప్రశ్నించగా, తాను పార్లమెంట్ కు వస్తుండగా దారిలో ప్రమాదానికి గురయ్యేలా ఉన్న ఆ కుక్కపిల్లను చూసి కాపాడానని తెలిపారు. ఒక జీవి ప్రాణాన్ని కాపాడితే తప్పేంటని, పార్లమెంట్‌కు కుక్కపిల్లను తీసుకురావొద్దని ఏదైనా చట్టం ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమె ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు, ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. దానితో ఎలాంటి సమస్య లేదా నేను ఒక జంతువును కాపాడితే అది పెద్ద చర్చ అవుతుందా అని వ్యాఖ్యానించారు. రేణుకా చౌదరి వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇది పార్లమెంట్‌ను, ఎంపీలను అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. రేణుక తన సహచర ఎంపీలందరినీ కుక్కలతో పోల్చారని, కాంగ్రెస్ పార్టీ చర్చలు కాకుండా డ్రామాలు కోరుకుంటోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ సంస్థలపై గౌరవం లేదని, రేణుకా చౌదరి దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.


## ఉజ్జయిని సామూహిక వివాహాల్లో పెళ్లిచేసుకున్న సిఎం కుమారుడు



**ఉజ్జయిని, డిసెంబరు 1:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తన కుమారుడి వివాహాన్ని అత్యంత నిరాడంబరంగా, సామాజిక బాధ్యతతో జరిపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉజ్జయినిలో జరిగిన ఒక సామూహిక వివాహ వేదుకలో మరో 21 జంటలతో పాటు తన చిన్న కుమారుడు అభిమన్యు యాదవ్ వివాహాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అభిమన్యు డాక్టర్ ఇషిత మెడలో మూడు ముళ్లు వేశారు. సుమారు 25,000 మంది అతిథులు హాజరైన ఈ వేడుకను భారీ ఎత్తున ఏర్పాటు చేసినా, ఆడంబర ప్రదర్శనకు బదులుగా సామాజిక సమానత్వానికి పెద్దపీట వేశారు. వేర్వేరు సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన 22 జంటలు ఒకే వేదికపై ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ "మా కుమారుడు అభిమన్యు, కోడలు ఇషితతో పాటు మరో 21 జంటలు ఈ పవిత్ర వేడుకలో ఒక్కటయ్యాయి. సనాతన సంస్కృతి, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు. యోగా గురు రాందేవ్ బాబా ఈ జంటలన్నింటికీ వేదమంత్రాల సాక్షిగా వివాహ క్రతువును జరిపించారు. ఇలాంటి గొప్ప ఆదర్శాన్ని ప్రదర్శించిన తొలి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అని ఆయన ప్రశంసించారు. ఈ చర్య దేశంలోని సంపన్న కుటుంబాలకు స్ఫూర్తినిస్తుందని, పెళ్లిళ్ల పేరిట జరిగే అనవసరపు ఖర్చులకు అడ్డుకట్ట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, దుర్గాదాస్ ఉయికే, అసెంబ్లీ స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# గగనతలంలోనే లక్ష్యాన్ని ఛేదించిన 'కిజెలెల్మా'

### తుర్కియే అమ్ములపొదిలో అధునాతన అస్త్రం



**అంకారా, డిసెంబరు 1:** ప్రపంచ వైమానిక రంగంలో తుర్కియే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది. నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్ 15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన గోక్‌డోగన్ క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన మురాద్ ఏసా రాడార్ కీలక పాత్ర పోషించింది. ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన బేకర్ హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి నాంది పలికాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధవిమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని తెలిపారు. బేకర్ సంస్థ తన ప్రతిష్ఠాత్మక మియస్ ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యేసామర్థ్యం దీని ప్రత్యేకతలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మాబి, కిజెలెల్మాసి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## పార్లమెంటు సమావేశాలు కుదించడంపై విపక్షాలు సీరియస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందన్నారు. కేవలం 15రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెం టులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు.

# అవినీతి కేసుల్లో క్షమాభిక్ష ప్రసాదించండి

### వారానికి మూడుసార్లు కోర్టుకు వెళ్లాల్సివస్తోంది

### ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జోగ్‌కు ప్రధాని నెతన్యాహు లేఖ



**టెల్‌అవీవ్, డిసెంబరు 1:** పలు అవినీతి కేసుల్లో ఐదేళ్లుగా అభియోగాలను, కోర్టు విచారణను ఎదుర్కొం టున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అధికారికంగా లేఖ రాశారు. ప్రధాని కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు అధ్యక్ష కార్యాలయం దీనిని అసాధారణ అభ్యర్థనగా పేర్కొంది. ఇది అనేక చిక్కులతో ముడిపడి ఉందని తెలిపింది. తనపై సుదీర్ఘంగా సాగుతున్న విచారణను ముగించాలని అందులో నెతన్యాహు కోరారు. తనపై విచారణ దేశాన్ని విభజిస్తోందని ఓ వీడియో సందేశంలో ఆయన పేర్కొన్నారు. వారానికి మూడుసార్లు తాను న్యాయస్థానానికి హాజరుకావాల్సి వస్తోందని, దీని వల్ల దేశానికి నాయకత్వం వహించడం కష్టమవుతోందని తెలిపారు. 'నాపై విచారణ విషయంలో దేశం ముక్కలుగా విడిపోయింది. క్షమాభిక్ష ప్రసాదిస్తే దేశ ఐక్యత పునరుద్ధరణకు తోడ్పడుతాను. ఇజ్రాయెల్ చరిత్రలో హాజరైన ఏకైక ప్రధానమంత్రిగా నిలిచారు. సంపన్న రాజకీయ మద్దతుదారులకు ఆయన అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహుకు క్షమాభిక్ష ప్రసాదించాలని హెర్జోగ్‌ను కోరారు. క్షమాభిక్ష కావాలనుకునేవారు తనకు అధికారికంగా లేఖ పంపాల్సి ఉంటుందని ఆ సమయంలో హెర్జోగ్ స్పష్టం చేశారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి తదితర అభియోగాలతో మూడు కేసుల్లో నెతన్యాహు విచారణ ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు ద్విదేశ పరిష్కారమే మార్గమని పోప్ లియో-14 తెలిపారు. రెండుపక్షాలకు ఈ పరిష్కారమే న్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

# సంక్షిప్తంగా..

## బెంగళూరు ట్రాఫిక్‌పై సమాజ్‌వాది ఎంపి సీరియస్




**బెంగళూరు, డిసెంబరు 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగర రహదారులు, ట్రాఫిక్ జామ్‌లపై సమాజ్‌వాది పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర పోలీసులను యూజ్ లెస్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నగర ట్రాఫిక్ సమస్యపై సామాజిక మాధ్యమ వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి తీసుకువెళ్లారు. బెంగళూరు నగర ట్రాఫిక్ అత్యంత దారుణంగా ఉందని, ఇక్కడి పోలీసులు నిష్ప్రయోజకులని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆది వారం తాను ఢిల్లీ బయలుదేరగా, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రహదారిపై ఒక్క పోలీసు కూడా కనిపించలేదని విమర్శించారు. విమా నాశ్రయానికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరు పోలీసులను తాను సంప్రదించానని, కానీ వారు స్పందించలేదని ఆరోపించారు.

## భూకేటాయింపుల కేసుల్లో బంగ్లా మాజీ ప్రధానికి ఐదేళ్లు జైలు

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువ రించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

## అతిపెద్ద నాటకాల రాయుడు మోడీయే: ఖర్గే, జైరామ్ ధ్వజం



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడి వేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి నాటకానికి తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. గడచిన 11 ఏళ్లుగా కేంద్రప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలాపెద్దదని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావే శాల్లోనే దాదాపు 12బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తు చేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాలకన్నా తక్కువసమయంలో, మరికొన్నింటిని అసలు చర్చలేకుండానే పాస్ చేశారని విమర్శించారు.

## హైకమాండ్‌తో శశిథరూర్‌కు పెరిగిన అంతరం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ హైకమాండ్ మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పుష్కరాలకన్నా ముందే పోలవరం పూర్తి



- ప్రతి కుటుంబానికి సంజీవని. - ఇంటి వద్దకే వైద్యం.
- కోకో , కొబ్బరి , కాఫీ కలయికతో న్యూ ట్రెండ్.
- కొల్లేరు సమస్యను పరిష్కరిస్తాం. - ఇష్టపడి కష్టపడితేనే ఫలితం.
- ఉంగుటూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.










**ఏలూరు , ఉంగుటూరు ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాన్ని , పారిశ్రామిక రంగాన్ని, ఐటి రంగాన్ని అభివృద్ధి చేస్తూ మరోవైపు ప్రతి కుటుంబానికి ఉపయోగపడేలా రాష్ట్రంలో సంజీవని వైద్య పథకాన్ని అమలు చేయబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలోని నల్లమాడ గ్రామంలో ప్రజావేదిక నుండి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ రంగాలను అభివృద్ధి చేస్తూ ప్రజావసరాలను తీరుస్తూ మరోవైపు ప్రజా ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యతను కల్పిస్తూ ప్రతి ఇంటికి సంజీవని పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ పేరు పెట్టడానికి ప్రధాన కారణం ఆనాడు లక్ష్మణుడు మూర్చపోయినప్పుడు హనుమంతుడు సంజీవ పర్వతం నుండి తెచ్చి రాముడికి ఔషదాన్ని లక్ష్మణుడు కోసం ఇచ్చిన విధంగా రాష్ట్రంలో ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తామన్నారు. తొలిత ఆయన గొల్లగుడెంలో గోపినాధపట్టణంలో పెన్షన్లను పంపిణి చేసారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న గుడ్ల వాసవి కుటుంబాన్ని ఆమె ఆర్థిక పరిస్థితిని సమస్యలను తెలుసుకుని తగిన సాయం అందించవల్సిందిగా కలెక్టర్‌ను ఆదేశించారు. పి4 పథకంలో ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తను అనుసంధానించడానికి ఇలాంటి కుటుంబాలను ఆదుకోవడమే ప్రధాన కారణం అన్నారు. రాష్ట్రంలో అమరావతి, పోలవరం, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని 2028 కల్లా అమరావతిని సుందరనగరంగా తీర్చుదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖలో లక్ష నలభై వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. 2027 పుష్కరాలకన్నా ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతీకి అంకితం ఇచ్చేందుకు శరవేగంగా పనులు జరుపుతున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995 నుండి 2004 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు గొప్ప అభివృద్ధిని సాధించిందని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ ప్రగతిని చెడగొట్టలేదని అదే లక్ష్యంతో 2014 -19 మధ్య ఏపిని అభివృద్ధి చేస్తే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాష్ట్ర ప్రగతిని పూర్తిగా విధ్వసం చేసారని గత ఐదేళ్ళకు ఈ పద్దెనిమిది నెలల పాలనకు తేడా కనబడుతున్నదా లేదా అని ప్రజలను ప్రశ్నించారు. రాష్ట్రంలో నెలకొన్న రహదారుల మరమ్మత్తుల సమస్యలను కూడా జనవరికల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. చాలాచోట్ల మద్యపానం , గంజాయికి మహిళలు కూడా లోనవుతున్నారు. అందుకే లేడీ డాన్స్ తయారవుతున్నారన్నారు. మహిళలను సైత్యం కొందరు నేరస్తులుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. గతంలో రాయలసీమలో ముఠాలు ఉండేవని వాటన్నింటిని నిర్మూలించామని సిఎం చెప్పారు. దేవాలయాలు , ప్రార్ధన మందిరాల జోలికి వస్తే అదేవారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ఇవాళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్ళిన నవ్వు ముఖంతో స్వాగతం పలుకుతున్నారని కష్టపడి పనిచేసినప్పుడే మంచి ఫలితం వస్తుందన్నారు. కొంతమంది నటన చేసి కష్టపడినట్లు నడిస్తే నటనే మిగులుతుందని ఎద్దేవా చేసారు. ఏలూరు జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో కూడా పారిశ్రమలో తెస్తామన్నారు. రెండు పంటలు వరి వేస్తే కొనే నాదుడు ఉండదని 2వ పంటను మార్చుకోవాలని హితవు పలికారు. ఇవాళ డెల్టా కన్నా మెట్టప్రాంత భూములు రేట్లు పెరగడానికి ప్రధానంగా వాణిజ్య పంటలను అభివృద్ధి చేయటమే కారణం అన్నారు. ఇక్కడ నుండి కోకో,కొబ్బరి, అరుకులో కాఫీ జోడించి చాక్లెట్లు , ఐస్‌క్రీమ్‌లు తయారుచేయవచ్చారన్నారు. వికశిత్ భారత్ ప్రధాని లక్ష్మ్యమని అదేవిధంగా అగ్రజాతిగా తెలుగు జాతి అలరారటమే కూటమి లక్ష్మ్యం అన్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు కోరిన విధంగా నియోజకవర్గంలో ఆసుపత్రి, రోడ్లు వసతిగృహాల సమస్యలకు నిధులు మంజూరు చేస్తామన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వీ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో సాధించిన ప్రగతిని తయారు చేసిన ప్రణాళికను వివరించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదేండ్ల మనోహర్, సమాచార శాఖామంత్రి కొలుసు పార్ధసారధి , ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,సమన్వయ కర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ గంటా పద్మాశ్రీ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ , చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్, చిర్రి బాలరాజు,మద్దిపాటి వెంకటరాజు , కామినేని శ్రీనివాస్, ఏపి ఆప్కాబ్ ఛైర్మన్ గన్నీ వీరాంజనేయులు , ఐజి అశోక్ కుమార్ , జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ తదితరులు పాల్గొన్నారు.









## ఏలూరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చిత్రమాలిక



















## ఏం రోషన్ బాగున్నావా అంటూ ఉత్సాహంగా ..
## పలకరించిన సీఎం చంద్రబాబు నాయుడు



చింతలపూడి.. ప్రభాత వార్త: ఉంగుటూరులో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ ను భుజం తట్టి ఉత్సాహంగా చంద్రబాబు నాయుడు పలకరించారు చింతలపూడి నియోజకవర్గానికి చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విజ్ఞాపన ముఖ్యమంత్రి కే అందజేశారు ఎమ్మెల్యే రోషన్ కుమార్ చేసిన విజ్ఞప్తిపై స్పందించిన ముఖ్యమంత్రి ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాల అమలకు కృషి చేస్తామని సానుకూలత వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ కు అతి త్వరలో మోక్షం కలగనుందని,ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డు ఫోర్ లైన్ గా మార్చడానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాము అని తెలియజేస్తూ చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి నా వంతు సహకారం అందిస్తాను అని తెలియజేసారు, శాసన సభ్యులు ముఖ్యమంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రొబ్బి చేతుల మీదుగా పించన్లు పంపిణీ,



పెనుమంట్ర-ప్రభాతవార్త, : మండలంలోని మార్టేరు దేవాంగుల వీధిలో వితంతువులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు, కిడ్నీ డయాలసిస్, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పంచన్ సొమ్మును ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంటు దేవాంగ బిసి సాధికారిక సమితి కన్వీనర్ రొబ్బి భాస్కరరావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం పెంచని విధంగా పింఛన్లు పెంచిందని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం అమలుచేసి సూపర్ హిట్ చేసిందన్నారు. పింఛన్ దారులు అందరూ కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొడవటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యాధికారి గా కీరణ్మయి.

అత్తిలి/ గణపవరం- డిసెంబర్ 1 ( ప్రభాత వార్త): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భముగా గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. పి. కీరణ్మయి కి ఉత్తమ వైద్యాధికారిగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ అధికారి డాక్టర్ ఎం. రవి కుమార్ అవార్డు అందజేశారు. ఈ సంవత్సరములో ఎక్కువ స్క్రీనింగ్ లు చేయటం వలన ఈ అవార్డు వచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు.

## జూనియర్ కాలేజీలో వృత్తి విద్యా శిక్షణ తరగతులు



తణుకు, డిసెంబర్ 1(ప్రభాత వార్త): తణుకు ఎస్.ఎన్.వి.టి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ, ఎంఎల్‌టీ గ్రూపులు చదువుతున్న మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణ తరగుతులు సోమవారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ వి.తులసిలక్ష్మి తెలిపారు. ఈ మేరకు తణుకులోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.కె.స్వరూప, జి.సునీత, ఎం.ఎస్.ఆర్.రాజేశ్వరి పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర కాలేజీలో ఫిషరీస్ యూనివర్సిటీకీ కొత్త బిల్డింగ్ ఏర్పాటు
### ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



నరసాపురం: ఫిషరీస్ యూనివర్సిటీ నూతన భవనాన్ని స్వర్ణాంధ్ర కాలేజీలో బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వసతులు సౌకర్యాలకు కోసం ప్రస్తుతానికి స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో తాత్కాలిక భవనంలో క్లాసులు ప్రారంభించడం ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతానికి 120 మంది విద్యార్థులు ఉన్నారని ఈ నెల నాలుగో తారీఖు నుంచి ఇంకొక 60 మంది విద్యార్థులు జాయిన్ అవుతారని ఆయన అన్నారు . త్వరలోనే ఆక్వా యూనివర్సిటీ పనులు ప్రారంభమవుతాయని అప్పటివరకు క్లాసులు ఇక్కడ కొనసాగడానికి అవకాశం కల్పించిన స్వర్ణాంధ్ర యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆక్వా యూనివర్సిటీకి కొత్తగా భవనాన్ని ఇచ్చిన స్వర్ణాంధ్ర యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు,ఫిషరీస్ యూనివర్సిటీ ఆఫీసర్ అండ్ స్పెషల్ డ్యూటీ సుగుణ, స్వర్ణంధ్ర కాలేజ్ చైర్మన్ కే వి సత్యనారాయణ, కోశాధికారి కే వి త్రినాధ స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ఇతర పాలకవర్గం, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, వలవల నాని, వాతాడి ఉమా,నిప్పులేటి తారకరామారావు,బందెల రవీంద్ర ,వాతాడి కనకరాజు, ఇంటి మురళి, పోలిశెట్టి నళిని అంబటి అరుణ ,కొప్పడ కృష్ణవేణి, బొమ్మిడి కృష్ణమూర్తి కుమారి మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.



## పండగలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



వేలేరుపాడు, డిసెంబర్1, ప్రభాత వార్త : డిసెంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సోమవారం సచివాలయ ఉద్యోగులు కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని కూటమి నాయకులందరూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేలేరుపాడు తెదాపా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ పెన్షన్ల కార్యక్రమాన్ని పరిశీలించి కొన్నిచోట్ల పెన్షన్లను పంపిణీ చేశారు. వేలేరుపాడు సంత మార్కెట్ నందు నూతన పెన్షన్లతోపాటు పాత పెన్షన్లను రేపాకగోమ్ము సర్పంచ్ వెంకమ్మ చేతుల మీదుగా అందజేశారు. మండలంలో సోమవారం ఒక్కరోజే 89శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగిందని,కోయిదా కట్కూర్ వంటి గ్రామాలలో ఆఫ్ లైన్లో పెన్షన్ పంపిణీ నిర్వహించామని, మంగళవారంతో 92 నుండి 93శాతం వరకు పంపిణీ జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలియజేశారు. పండగలా జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, కట్టం రాంబాబు, కుకునూరు సత్యనారాయణ, చాపర్ల శ్రీను,ఏ వెంకన్న, బాబ్జి, క్రాంతికుమార్, నూపా శ్రీరాములు, కోటిపల్లి ముత్యాలరావు, అర్జా రాజు, జెమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్లు అందజేసిన ఎమ్మెల్యే



. అత్తిలి/ ఇరగవరం - డిసెంబర్ 1( ప్రభాతవార్త ): ఇరగవరం మండలం ఏలేటిపాడు గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ కార్యక్రమములో తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లను ఎమ్మెల్యే రాధాకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమములో మండల కూటమి నాయకులు ,మండల స్థాయి అదికారులు ,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇరగవరం డిప్యూటీ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గా వి. వెంకట నారాయణ విధులలో చేరారు. పెనుమంట్ర మండలంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తు పదోన్నతి పై ఇరగవరం కు బదిలీ అయ్యారు.







## ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చిత్రమాలిక







## అర్జీదారుల సమస్యలకు నాణ్యమైనపరిష్కారం చూపాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం డిసెంబర్ 1ప్రభాతవార్త :పిజిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,అర్జీదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని,అర్జీదారుల ఫిర్యాదుల పరిష్కారం వారు సంతృప్తి చెందే విధంగా ఉండాలని,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఅన్నారు. సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి జి.పిచ్చయ్య, జిల్లా చేనేత శాఖాధికారి కె.అప్పారావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా సమస్యల పరిష్కారం ఉండాలన్నారు. అధికారులు లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం




చింతలపూడి.. ప్రభాత వార్త : ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడిలో హెల్త్ ఇన్స్పెక్షన్ కమిటీ, జువాలజీ డిపార్ట్మెంట్ మరియు ఎన్‌సిసి విభాగం సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని భవ్యంగా నిర్వహించింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు ప్రధాన అతిథిగా హాజరై మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి సోకే మార్గాలు, ప్రారంభ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలపై విద్యార్థులకు వివరమైన సమాచారం అందించారు. ఎయిడ్స్ పై ఉన్న అపోహలను తొలగిస్తూ సమాజంలో అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, ఎయిడ్స్ నిర్మూలనలో యువత పాత్ర, ముందస్తు జాగ్రత్తలు, మరియు సమాజ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్సిసి విద్యార్థులు ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం" అన్న లక్ష్యంతో రూపొందించిన ఆకర్షణీయ చార్టులు ప్రజల ఆకర్షణకు కేంద్రబిందువుగా నిలిచాయి. కార్యక్రమం అనంతరం కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, చింతలపూడి పట్టణ ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన సందేశాలు చేరువ చేశారు. ర్యాలీతో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## భీమవరం మున్సిపాలిటీ లో ఆర్. జె. డి. నాగనర్సింహారావు సమీక్ష



భీమవరం డిసెంబర్ 1 ప్రభాతవార్త :పురపాలక సంఘ కార్యాలయం లో సోమవారం మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ ( రాజమహేంద్రవరం)సీహెచ్. నాగనర్సింహారావు పురపాలకు సంఘ విభాగాల అధిపతులు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్తిపన్ను వసూలు, నీటి పన్ను వసూలు పట్టణంలోని అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ, పట్టణ పరిధిలోని షాపుల నుండి వసూలు చేసే డిఅండ్ ఒ ట్రేడు లైసెన్స్ ఫీజు వసూళ్ల పై సమీక్షా సమావేశం చర్చించింది. పురపాలక సంఘ పరిధిలో ఇంకను వసూలు చేయవలసిన పన్ను, పన్నేతర వసూళ్లను సకాలంలో వసూలు చేసి పురపాలక సంఘం ఆదాయం పెంచుటకు ఆదేశాలు జారీ చేసారు. పురపాలక సంఘ పరిధిలో పారిశుధ్య పురోగతిపై సమీక్ష నిర్వహించి పట్టణంలో తడి పొడి వ్యర్థాలను వేరువేరుగా సేకరించి వాటిని 100% ప్రాసెస్ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేసించారు. ప్రజల నుండి వచ్చే పీజీ ఆర్ ఎస్, పురమిత్ర ఫిర్యాదులను సకాలంలో సరైన పద్ధతులు పరిష్కరించవలసిందిగా సిబ్బంది అందరికీ ఆదేశాలు జారీచేసారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్, ఇంజనీరు అసిస్టెంట్ సిటీ ప్లానర్ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావం ఉన్నందున కోతలు ఆపండి



చాట్రాయి, డిసెంబర్ 1, ప్రభాతవార్త : వాతావరణ శాఖ తుఫాను ప్రభావం ఉన్నట్లుగా తెలియజేస్తున్నందున రైతులు వరి కోతలు రెండు రోజులు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి శివశంకర్ అన్నారు. మండలంలో పలు గ్రామాలలో పర్యటించి వరి కోతలను పరిశీలించడంతోపాటు ఆరబెట్టిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో ఖరీఫ్ సీజన్ గాను వరి సాగు12,500 చేయగా ఇప్పటికే 8000 ఎకరాలలో వరి కోతల పూర్తి అయినట్లు ఆయన వివరించారు. కోతలు కోయని రైతులు నిలిపివేయడం మంచిదని ఆయన రైతులకు తెలియజేశారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా1566 మంది రైతుల వద్ద నుండి 22.48 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతోందని రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలకు సహకరించండి




పెనుగొండ,డిసంబర్ 01,ప్రభాత వార్త: స్థానిక త్యాగరాజు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.బి. వాసుదేవరావు, కోశాధికారి పీవీ ప్రతాప్ మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే అఖిలభారత సిఐటియు 18వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.రెండు వేల మంది ప్రతినిధులు, 28 విదేశీ సౌహార్ద ప్రతినిధులు పాల్గొననున్న ఈ మహాసభలో కార్మికుల, రైతుల, స్కీమ్ వర్కర్ల సమస్యలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిపారు. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించిన నేతలు, సమాన పనికి సమాన వేతనం, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం, సంక్షేమ బోర్డుల పునరుద్ధరణ వంటి తీర్మానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, సభ్యులు నాగిశెట్టి గంగారావు, కే. తులసి, ఎస్.కె. పాదుషా తదితరులు పాల్గొన్నారు.

# ఉండి బస్టాండ్ లో వసతుల కల్పన కు భూమిపూజ



ఉండి డిసెంబర్ 1ప్రభాతవార్త :ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉండి ఆర్టీసీ బస్టాండ్ నందు మౌలిక వసతుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణంరాజు తెలిపారు. సోమవారం ఉండి బస్టాండ్ నందు 25 లక్షల రూపాయలు వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మరియు ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు రామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఉండి బస్టాండ్ పల్లంగా ఉండటం వలన వర్షం వస్తే నీరు నిలబడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ ఇన్ గేట్ నుండి అవుట్ గేట్ వరకు 25 లక్షల రూపాయల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో కాంక్రీట్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# వేణుగోపాల స్వామివారి ఆలయంలో గీతాజయంతి.



అత్తిలి- డిసెంబర్ 1 (ప్రభాతవార్త): అత్తిలి లో గల రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి వారి ఆలయంలో గీతా జయంతి సందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# సౌమ్య-జాన్ వధూవరులకు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆశీస్సులు



పెనుగొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సిద్ధాంతం పి స్ ర్ కళ్యాణ మండపం పూలమాలలతో, వెలుగుల కొలువులతో కాంతులు విరజిమ్మింది. సౌమ్య%-%జాన్‌ల వివాహ సత్కార వేడుకకు సంబంధించి ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా, ఆనందోత్సాహంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి వధూవరులను ఆశీర్వదించేందుకు అతిథులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ వధూవరులను ఆశీర్వదిస్తూ సుసంపన్నమైన, ప్రేమపూర్వక జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరులతో స్వల్పంగా మాట్లాడి, వారి కుటుంబ సభ్యులను పలకరించారు. అలాగే టిడిపి, జనసేన, బీజేపీ నుండి పలువురు నేతలు హాజరై కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక రంగం నుంచి కూడా పలువురు ప్రముఖులు హాజరై వేదికను మరింత చైతన్యవంతం చేశారు. ఇలపర్రు సొసైటీ చైర్మన్ కేతా సత్తిబాబు ప్రత్యేకంగా హాజరై వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు, విలువలు ఎంతో గొప్పవని, ఇలాంటి శుభసందర్భాలు ప్రజలను ఒకచోట చేరిచే పర్వదినాలని పేర్కొన్నారు. వేదికపై సంగీతం, అలంకరణలు, అతిథుల సందడిఇవన్నీ వేడుకను మరింత రంజుగా మార్చాయి. అతిథులకు ఏర్పాటు చేసిన సత్కారం, విందు అందరినీ ఆకట్టుకుంది. మొత్తానికి, సౌమ్య%-%జాన్‌ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం నేతల ఆశీర్వచనాలతో, స్నేహితుల ప్రేమతో, కుటుంబ సభ్యుల ఆతిథ్య మాధుర్యంతో విశేషంగా నిలిచింది.

# రహదారిపై ఉన్నఊసలు తొలగించండి



మొగల్తూరు డిసెంబర్ 1( ప్రభాతవార్త) మొగల్తూరు గ్రామంలో నేషనల్ హైవే 216 జాతీయ రహదారి ప్రక్కన ఇనుప ఊసలు పర్యవేక్షణ అధికారులు నిర్లక్ష్యానికి వదిలి వేయడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. 216 జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి అయినప్పుడు రహదారి వెంబడి ఇనప ఊసలు అక్కడక్కడ ఉండడంతో రహదారిపై వెళ్లే వాహనదారులకు అనేక రకాలుగా సమస్య ఎదుర్కొంటున్నారు. ఈ జాతీయ రహదారిపై ప్రతినిత్యం వేలాది వాహనాలు వేడుతుండగా ఇనుప ఊసలు అక్కడక్కడ ఉండడంతో కనిపించకుండా ఉండడంతో ప్రయాణికులు చాలా ప్రమాదానికి గురి కావలసి వస్తోందని పలువురు స్థానికులు వాపోతున్నారు. 216 జాతీయ రహదారి మార్గంలో అక్కడక్కడ కనిపిస్తున్న ఇనుప ఊసల సమస్యను రహదారి పరిరక్షించే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం చేయలేకపోతున్నారని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 216 జాతీయ రహదారి పర్యవేక్షించే అధికారులు తక్షణం ఇనుప పూసలను తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందుగానే జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మెగాస్టార్ చిరంజీవిసాయం కోసం అభిమాని కుటుంబం ఎదురు చూపు



మొగల్తూరు డిసెంబర్ 1 ( ప్రభాతవార్త)మెగాస్టార్ చిరంజీవి స్వగ్రామమైన మొగల్తూరు గ్రామంలో ఉన్న గోడావారిపేటకు చెందిన కొయ్యే నాగరాజు చిరంజీవి వీరాభిమాని అనారోగ్యంతో గత కొంతకాలం క్రితం మృతి చెందారు. అయితే మరణానికి ముందు చిరంజీవిని కలుసుకోవాలని ఆయన చివరి కోరిక కావడంతో చిరంజీవి ఫ్యాన్స్ ద్వారా సమాచారం అందుకున్న చిరంజీవి నాగరాజు భార్య భర్తలను పిలిపించుకొని మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ సమయంలో కుటుంబానికి ఏ సాయం కావలసిన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాగరాజు మరణం అనంతరం కుటుంబ పోషణ అతని భార్య మీనా కు భారంగా మారింది. దానికి తోడు ఆమెకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. విషయాన్ని మెగాస్టార్ చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె కోరుతుంది.

## జంగారెడ్డిగూడెంలో ఎన్టీఆర్ పింఛన్లు పంపిణీ కార్యక్రమం



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : ప్రతి నెల ఎన్టీఆర్ పింఛను పంపిణీలో భాగంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో పేదల సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా కూటమి ప్రభుత్వం పథకాలు వర్తింపచేస్తోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత, నేత కార్మికులతో పాటు సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా రూ. 4వేల నుంచి రూ. 15వేల ఆర్థిక సాయం పింఛన్ రూపంలో లభిస్తుందన్నారు. 'ఎన్టీఆర్ భరోసా 'దీపం 2.0' కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' కింద పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ. 15వేలు, 'స్త్రీ శక్తి' కింద ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' కింద రూ. 20 వేల పెట్టుబడి సాయం, 'ఆటోడ్రైవర్ల సేవలో' కింద ఆటో సోదరులకు రూ. 15 వేలు, 5 రూపాయలకే టిఫిన్, భోజనం అందించే 'అన్న క్యాంటీన్ల' పునరుద్ధరణ తదితర పథకాలను కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు. వైసిపిలో పెన్షన్లు అదనంగా పెంచలేదు సరికదా ఉన్నవి తీసేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటి పెద్ద మరణిస్తే వెంటనే అతడి భార్యకు పెన్షన్ ఇస్తున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరు రామచంద్రరాజు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు, కౌన్సిలర్ తెల్లగారపు జ్యోతి,బొబ్బర రాజ్ పాల్ ,షేక్ ముస్తఫా,గుమ్మడి ప్రసాద్,రావూరి కృష్ణ, తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు,

# పేదల పెద్ద కొడుకు చంద్రన్న

### డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి.



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ద్వారా పేదలకు పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తున్నారు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. ఈరోజు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు మరియు సచివాలయం సిబ్బందితో కలిసి ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందజేసి వారితో మాట్లాడారు. ఈసందర్భంగా శేషు మాట్లాడుతూ, ప్రతి నెల ఒకవట తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పేదల వద్దకు వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం ద్వారా పేదవారి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది అని ఆయన అన్నారు. 17 నెలలుగా ఇప్పటి వరకు కేవలం పెన్షన్ల కోసమే 50,763 కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని ఇది దేశంలోనే అతిపెద్ద డీబీటి కార్యక్రమం అని మరే రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. అలాగే రైతుల కోసం పంచ సూత్రాలతో కార్యక్రమం రూపొందించారని అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాల్లో అనుకున్న సమయానికి ఇస్తున్నారని, ధాన్యం కొనుగోలు చేసిన 4 గంటల వ్యవధిలోనే వారి ఖాతాల్లో సొమ్మును జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీనివాసరావు, కార్యదర్శి తడికల దావీదు, మండల బీసీసెల్ ప్రధాన కార్యదర్శి రాగాని రామకృష్ణ, పులపాకుల ప్రసాద్, దాసరి లోకేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్: 9704502377

## జిల్లాలో 2,59,688 మందికి రూ 113.63 కోట్లు పంపిణీ.

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

ఏలూరు/నూజివీడు, డిసెంబరు: 01 నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో సోమవరం ఉదయం 7గంటలకే అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లును ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును స్వయంగా అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు, మంత్రికి ఘనస్వాగతం పలికారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున పింఛన్లును సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు.

### తొలి రోజే 92శాతం పెంక్షన్ల పంపిణీ నమోదు



పోడూరు, డిసెంబర్ 01, ప్రభాత వార్త : ఆచంట మండలంలో ఈ నెల పింఛన్ల పంపిణీ ఉత్సాహభరితంగా, చురుకుగా సాగింది. ఉదయం మొదలుకుని మండలంలోని 15 సచివాలయాల సిబ్బంది వేగవంతమైన సేవలతో పంపిణీని మరింత సజావుగా మార్చారు. సోమవారం మొత్తం 7,953 మంది పింఛన్ అర్హులలో 7,337 మందికి పింఛన్లు ఇవ్వడం ద్వారా తొలి రోజే 92 శాతం పూర్తి కావడం ప్రత్యేకతగా నిలిచింది. ప్రజలకు అండగా నిలుస్తూ ప్రభుత్వం ఈ నెల పింఛన్ల కోసం మొత్తం రూ. 3,42,57,500 ను విడుదల చేయగా, తొలి రోజే రూ. 3,14,30,500 గ్రహీతులకు చేరింది. పింఛన్ కోల్పోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించిన ఎంపిడిఓ బి. కృష్ణ మోహన్, సచివాలయ సిబ్బందిని అభినందిస్తూ ప్రతి అర్హుడికి పింఛన్ అందించాలని ప్రభుత్వ లక్ష్య%శీ%, అదే దిశగా అందరం కృషి చేస్తున్నామని అన్నారు. వృద్ధులకు చిరునవ్వులు పూయించిన ఈ వేగవంతమైన పంపిణీ మండలంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించింది. ప్రజలు కూడా ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం పెరుగుతోందని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

### ఎయిడ్స్ అనేది ఒక అనారోగ్యం మాత్రమే !నేరం కాదు

దెందులూరు డిసెంబర్ 1 వార్త : స్థానిక బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని పి. రోషిని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదీన ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. హెచ్ఐవి అనేది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను బలహీనపరిచే వైరస్. ఎయిడ్స్ అనేది హెచ్ఐవి సంక్రమణ యొక్క చివరి దశ . హెచ్ఐవి సోకే మార్గాలు అసురక్షిత లైంగిక సంబంధం, కలుషితమైన సూదులు, చిరంజీవిల వాడకం, తల్లి నుండి బిడ్డకు సంక్రమించడం, వైరస్ ఉన్న రక్తం ద్వారా వ్యాపిస్తుంది అని తెలియజేసింది. వ్యాపించని మార్గాలు సాధారణ స్పర్శ, ఆలింగణం ,దగ్గటం ,తుమ్మడం, ఒకే మరుగుదొడ్డిని వాడటం ద్వారా హెచ్ఐవి వ్యాపించదు. ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం ,వ్యాధి సోకిన వారి పట్ల సామాజిక వివక్షను తొలగించడం. ఎయిడ్స్ అనేది ఒక అనారోగ్యం మాత్రమే ,నేరం కాదు . 2025 థీమ్ అంతరాయాలను అధిగమించడం ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం విద్యార్థులు రెడ్ రిబ్బన్ తో ఎయిడ్స్ ఆకారంలో నిలబడి చక్కటి అవగాహనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలకు సహకరించండి




పెనుగొండ,డిసంబర్ 01,ప్రభాత వార్త: స్థానిక త్యాగరాజు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.బి. వాసుదేవరావు, కోశాధికారి పీవీ ప్రతాప్ మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే అఖిలభారత సిఐటియు 18వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు.రెండు వేల మంది ప్రతినిధులు, 28 విదేశీ సౌహార్ద ప్రతినిధులు పాల్గొననున్న ఈ మహాసభలో కార్మికుల, రైతుల, స్కీమ్ వర్కర్ల సమస్యలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిపారు. కేంద్ర%- రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించిన నేతలు, సమాన పనికి సమాన వేతనం, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం, సంక్షేమ బోర్డుల పునరుద్ధరణ వంటి తీర్మానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వెంకటేశ్వరరావు, సభ్యులు నాగిశెట్టి గంగారావు, కే. తులసి, ఎస్.కె. పాదుషా తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి



## హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్,మేజింగ్ డైరెక్టర్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో సంజయ్ కులశ్రేష్ఠ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్షన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఖాళీగా ఉన్న 384 ప్రభుత్వ గ్రేడ్2 హాస్టల్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో ఖాళీగా ఉన్న 384 గ్రేడ్ 2 హాస్టల్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. సోమవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆ మేరకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో బాలురకు 743 బాలికలకు 367 హాస్టళ్లు అర కొర వసతులతో వున్నాయని, ప్రభుత్వ భవనాలలో నిర్వహిస్తున్న 660 వసతి గృహాలతో పాటు, అద్దె భవనాల్లో ఉన్న 450 బీసీ హాస్టళ్ల ను కూడా అన్ని మౌలిక వసతులతో శాశ్వత ప్రభుత్వ భవనాల్ని నిర్మించాలన్నారు. ఖాళీగా వున్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 384 వసతి గృహ సంక్షేమ అధికారి(గ్రేడ్ 2) పోస్టులు ఖాళీగా ఉండడంతో, సర్వీసులో ఉన్న సంక్షేమాధికారులకే ఈ 384 హాస్టళ్ళ అదనపు బాధ్యతలు అప్పగించారని, ఒకే వ్యక్తి రెండు హాస్టళ్ళ బాధ్యతలు నిర్వహించిన చోట్లనే, ఇటీవల పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయని, వెంటనే 384 వసతి గృహాల్లో గత ప్రభుత్వం వసతి గృహాలకు అధికారులను నియమించాలన్నారు.

గత ప్రభుత్వం నూతన మెనూ ప్రకటించిందే గానీ అందుకు అవసరమైన సరకులను ఏ రేటుకు కొనుగోలు చేయాలో స్పష్టతనీయ లేదన్నారు. ప్రస్తుత పెరిగిను మార్కెట్ రేట్లకు అనుగుణంగా డైట్ కాస్మోటిక్ చార్జీలను సవరించి ప్రభుత్వమే నిత్యావసరసరకులను సరఫరా చేయాలన్నారు. అప్పుడే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అంది, విద్యార్జనలో ప్రతిభ చూపగలిగి, సమాజాభివృద్ధికి దోహదపడగలరని శంకరరావు విజ్ఞప్తి చేశారు.

# గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ సంస్థలచే ఎంఒయులు

### సదస్సుపై ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు

### నిర్వహణ ఏర్పాట్లపై సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షి ంచారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్‌కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజాభవన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ముగుస్తుందని వెల్లడించారు.

# తక్కువ రేట్లకే భూములు ధారాదత్తం, 7న నిరసన దీక్ష

### హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు బిజెపి నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ నేతలు కలిశారు. సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9,292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది
కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు వెల్లడించారు.
హిల్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

కాగా.. రామచందర్ రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, జీహెచ్ ఎంసీ ఫ్లోర్ లీడర్ ఇతర నేతలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# యాసంగికి అనువుగా వేరుశనగ

### రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** యాసంగికి వేరుశనగ సాగు అనువుగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అంతేకాకుండా వేరుశనగ సాగు చేస్తే మంచి లాభాలు ఉంటాయని అన్నారు. మంచి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా దిగుబడులు పెరుగుతాయ న్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో వేరుశనగ సాగుకు అవసరమైన విత్తనాలు తయారుచేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఈ వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరికి ప్రత్నామ్నాయ పంటగా రబీలో వేరుశనగ పంటను రైతులకు సిఫారసు చేశారు. కేవీకే రూపొందించిన వేరు శనగ విత్తనాల రకాలపై శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. తెలంగాణ లో వేరుశనగను సుమారు 1.3 లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో దాదాపు 70శాతం వరకు మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లోనే సాగు చేస్తున్నారు. యాసంగిలో వేరుశనగ పంటను ఉత్తర తెలంగాణలో అక్టోబర్ రెండో పక్షంలోపు, దక్షిణ తెలంగాణలో నవంబర్ రెండో పక్షం వరకు విత్తుకోవచ్చని శాస్త్రేవేత్తలు వివరించారు. అధిక దిగుబడి సాధించాలంటే అనువైన రకాల ఎంపిక చేయాలి. రకాలను ఎంపిక చేసుకునేటప్పుడు రైతులు తమ ప్రాంతానికి అనువైన చీడ పీడలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి. తద్వారా పంట దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా కృషి విజ్ఞాన కేంద్రంలో తొలిసారిగా రెండేళ్ల కిందట నూనె గింజలు సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా అందులో తయారు చేసిన కదిరి లేపాక్షి (కే 1812) వెరైటీ వంగడాలను పరిచయం చేశారు. తొలి దశలో పది హెక్టార్ల విస్తీర్ణంలో ఈ వంగడాలను విత్తి రైతులకు పరిచయం చేశారు.

# రిజర్వేషన్‌ల సాధనకు ఢిల్లీలో ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా



బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో మధుసూదనాచారి, రిషి అరుణ్‌కుమార్, కృష్ణమోహనరావు తదితరులు

### 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన'లో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక మంది బిసిలు సోమవారం నగరంలో పెద్ద ఎత్తున 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన' నిర్వహించారు. ఈ ప్రదర్శన ఇందిరాపార్కు నుంచి ప్రారంభమై ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ప్రదర్శనలో పాల్గొన్న బిసిలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్‌ల సాధన కోసం ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా చేపడతా మని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తూనే తామే రోల్ మోడల్ అని చెప్పుకోవడం సిగ్గు చేటని విమ ర్శించారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని నరేంద్రమోడీతో చర్చిం చాలని, తప్పులు ప్రభుత్వం వద్ద పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం బట్టను కాల్చిమీదా వేయడం కాదా? అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఎన్నికలను వాయిదా వేసి, జివొ నెంబరు 46ను రద్దు చేసి జివొ నెంబరు 9 ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసే బాధ్యత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీదేనని ఆయన చెప్పారు. రాష్ట్ర శాసన మండలిలో బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రిషి అరుణ్‌కుమార్ బిసి కమిషన్ మాజీ చైర మ్న్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి కుల విద్యార్థి, యువజన, మహిళా, సంఘాల నాయ కులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ, విద్యార్థి నాయకుడు మోడీ రాందేవ్ నాయకత్వం వహించారు.

# వ్యవసాయ ఆవిష్కరణలు, మహిళా సాధికారతపై దృష్టి

### వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం 33వ వార్షిక సమావేశం

### పాల్గొన్న నీతిఅయోగ్ సభ్యుడు రమేష్‌చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 1, ప్రభాతవార్త :** వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్కరణలు మార్పుకు దారితీస్తాయని మరి అభివృద్ధిని సాధిస్తుందని అందుకే ఒకదానికి ఒకటి బలోపేతం చేసుకోవడం ముఖ్యమని పలువురు అతిథులు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నార్మ్‌లో దేశంలోని వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం (ఎరా) 33వ వార్షిక సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అతిథులుగా నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ హాజరయ్యారు. ముందుగా నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్‌లాల్ సభను స్వాగతిం చారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భం లో నార్మ్‌లో పురోగతిని వివరించారు. ఈ సంవత్సరం సదస్సు థీమ్ 'వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్క రణలు, మహిళలను సాధికారపరచడం, వాతావర ణాన్ని తట్టుకునే వ్యవసాయం చేయడంపై దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు.
అనంతరం నీతి ఆయోగ్ రమేష్ చంద్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్‌ను పొందాలని ఇది వారి ఆర్థిక సాధికారతకు దారితీస్తుందని మొత్తం శ్రామిక శక్తిలో మహిళలు 34 శాతం వాటాను కలిగి ఉన్నారని వ్యవసాయ సంబంధిత కార్యకలా పాలలో మహిళల భాగస్వామ్య 12 శాతానికి పెరిగిందని దేశంలో మగవారితో పోలిస్తే మహిళల సహకారం, ఉత్పాదకత ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ... వ్యవసాయఆహార వ్యవస్థల మొత్తం పరిధిలో ఆవిష్కరణలకు ఉన్న అపారమైన పరిధిని ఆయన వివరించారు.

వ్యవసాయంలో మహిళల పాత్రను మెరుగు పరచడంలో సవాళ్ళు అలాగే వాతావరణ మార్పులను ఎదుర్కోవడం వంటివి పర్యావరణం, సహకారాలు భాగస్వామ్యాలను, పెట్టుబడులను పెంచడం ద్వారా వ్యవసాయంలో ఆవిష్కరణలను ప్రోత్సహిం చవచ్చని ఆయన నొక్కి చెప్పారు. ఎరా కార్యదర్శి డాక్టర్ అంజని కుమార్, ఎరా అధ్యక్షుడు డాక్టర్ జోషిలు మాట్లాడుతూ... వ్యవసాయ వ్యాపారం అటువంటి మార్పుకు సాధనం.
లోటు, దిగుమతి ఆధారపడటం నుండి స్వయం సమృద్ధి, ఎగుమతి ఆధారిత వ్యవ సాయంగా భారతీయ వ్యవసాయం విజయ వంతంగా మారడాన్ని ఆయన ప్రశంసిం చారు. పిజెటిఎయు సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రి-సిస్టమ్స్ వ్యవస్థాపక డైరెక్టర్ డా.మొహంతి, ప్రపంచ మార్పు లకు అనుగుణంగా మారుతున్న భారతీయ వ్యవ సాయ పరిస్థితిలో ముం దంజలో ఉండ టానికి తమను తాము తిరిగి ఆవిష్క రించుకో వాలని కోరారు.

నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.సూద్ మాట్లాడుతూ... మహిళా సాధికారత కోసం ఎస్‌హెచ్‌జి ద్వారా మైక్రో ఫైనాన్స్, వ్యవసాయం, గ్రామీణ, వ్యవ సాయ స్టార్టప్‌లలో సాంకేతిక స్వీకరణ కోసం ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి నాబార్డ్ ద్వారా నిధులు సమకూర్చబడిన కార్యక్రమాల గురించి వివరించారు.




సమావేశంలో బుక్‌ను ఆవిష్కరిస్తున్న నీతి ఆయోగ్ రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

# రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి

### - 42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష ్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతం కు తగ్గిందన్నారు.ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరుగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు. అయినా దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఘణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో 2030 నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలనేది ఒక లక్ష ్యంగా పెట్టుకున్నామన్నారు. 25 సంవత్సరాల క్రితం ఆనాడు హెచ్ఐవి సోకిందంటే ఒక డిప్రెషన్ కు లోనై జీవితం ఇక అయిపోయందనే భావంతో ఉండేవారన్నారు. నేడు ధైర్యంగా నిలబడి ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపి హెచ్ఐవి సోకిన వారిలో ఆత్మస్థైర్యం నింపేవిధంగా అనేక మంది పని చేస్తున్నారు.. అలాంటి వారిలో నెట్ వర్క్ కమ్యునిటీ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ లాంటివారిని ఉదాహరించవచ్చన్నారు. హెచ్ఐవి అంటే ప్రాణాలు పోతాయి అనే భావన ఇవాళ లేదని, ఎందుకంటే తాను గుంటూరులో మొదటిసారి ఏఆర్టీ సెంటర్ 2004 సంవత్సరంలో ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదటగా ఎవరైతే రిజిస్టర్ చేసుకున్నారో వారు ఇంకా జీవించి ఉన్నారన్నారు. ఎయిడ్స్ సోకడం వల్ల ప్రాణాలు పోవట్లేదు కదా అనే నిరక్ష ్యం పనికిరాదని ఆ నిరక్ష ్యం ఖరీదు ప్రాణం కాకూడదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా యువత గుర్తించుకోవాలన్నారు. కొంతమంది ఏ తప్పిదం లేకపోయినా రమణ లాంటి చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం అన్నారు. గత ఏడాది కొత్తగా నమోదైన ఎయిడ్స్ కేసుల్లో విచిత్రంగా ఐటీ ఉద్యోగస్థులు ఉండటం ఆందోళకర విషయమని అన్నారు. నేడు ఐటీ ఉద్యోగస్థులలో కూడా కేసులు పెరుగుతున్నాయంటే రెండో వైపు దీని తీవ్రతను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన, ప్రాణం పోతుందని భయపడాల్సిన అవసరం నేడు లేదన్నారు. సేఫ్ సెక్స్ మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లితండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లలకి సేఫ్ సెక్స్ గురించి ఎయిడ్స్ వ్యాప్తి పై ఖచ్చితంగా అవగాహన ఏర్పరచాలన్నారు. పాఠశాలల్లో ఎయిడ్స్ సోకిన విద్యార్థులు ఎవరన్నా ఉంటే వారి పట్ల వివక్ష చూపరాదని అది కూడా అన్ని రోగాల లాగా డయాబెటిస్, హైపర్టెన్షన్ లాంటి ఒక రోగంలా ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు.దాదాపు 42 వేల మంది హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇవాళ పెన్షన్లు అందిస్తుందని, త్వరలో మిగిలిన అర్హులైన వారికి కూడా పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.



# పోలింగ్ బూత్ నుంచి సంస్థాగత నిర్మాణం బలోపేతం కావాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పోలింగ్ బూత్ నుంచి మొదలు కొని గ్రామం, మండలం, అసెంబ్లీ నియోజకవర్గం వరకు అన్ని స్థాయిలలో సంస్థాగతంగా పార్టీ నిర్మాణం బలోపేతం చేయాలని దీని కోసం డిసిసి అధ్యక్షులు నిత్యం కార్యకర్తలలో ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడానికి తెలంగాణ శ్రేణులు కష్టపడి ప్రజల్లో పనిచేయాలని కోరారు.పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి వాటి వారి అందుబాటులోకి తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు దృష్టిసారించాలని అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ విధానం అని ఆయన వివరించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాటేపల్లి నగేష్ రెడ్డి ముఖ్య అతిథితుల ఆశిస్సులు స్వీకరించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొబ్బిలి రామకృష్ణ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులకు పిసిసి చీఫ్ అభినందనలు తెలిపారు.

# జ్యుయెలరీ షాపులో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### 15 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం

### ముగ్గురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు

**హైదరాబాద్ (దుండిగల్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** జ్యుయెలరీ షాపులో చొరబడి వెండి ఆభరణాలు అపహరించిన కేసును పోలీసులు ఛేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద దొంగలించబడిన వెండి ఆభర ణాలు, చోరీకి ఉపయోగించిన వాహనం, గుణపం స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించగా ప్రధాన సూత్రదారితో పాటు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మేడ్చల్ అడిషినల్ డిసిపి పురుషోత్తం వెల్లడించారు. దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట పరిధిలోని సోమేశ్వర జ్యూయలరీ షాపులో గతనెల 7న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 15కేజీల వెండి ఆభరణాలు అపహరించారు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏసిపి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తును వేగవంతం చేశారు. వారికి లభించిన ఆధారాలతో చర్లపల్లిలో నివాసం ఉంటున్న కాలురామ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ ప్రాంతానికి చెందిన పాత నేరస్థుడు నాథురామ్ అదే ప్రాంతానికి చెందిన చేతన్ ప్రకాశ్, సిరాజుద్దీన్, మహేందర్, జైతరన్‌గోవింద్‌లతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కాలురామ్ వద్ద 3.5కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులను పోలీసులు రాజస్థాన్‌కు వెళ్ళి మూడు రోజులు పాటు శ్రమించి మరో ఇద్దరు నిందితులు చేతన్‌ప్రకాశ్, సిరాజుద్దీన్ అదుపులోకి తీసుకోగా నాథురామ్, మహేందర్, జైతరన్‌గోవిందలు పరారైయ్యారు. అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించగా ఆభరణాలు బెంగుళూర్ లోని జ్యూయలరీ షాపులో విక్రయించి నట్లు తెలిపారు. దీంతో సదరు ప్రాంతానికి వెళ్లి విక్రయిం చిన 11.5కేజీల ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో చోరీకి గురైన మొత్తం 15కేజీల వెండి ఆభరణాలు వెనక్కి తీసుకురావడంలో పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈకేసును త్వరితంగా ఛేదించడంలో కీలకంగా పనిచేసిన ఏసిపి శంకర్‌రెడ్డి, సిసిఎస్ ఏసిపి నాగేశ్వరరావు, దుండిగల్ సిఐ సతీష్, డిఐ బాల్‌రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, క్రైమ్ టీమ్ ఎస్సై ఈశ్వర్, శంకర్, హెడ్ కానిస్టెబుల్ రజనికాంత్, కాని స్టేబుల్స్ బాల్‌రెడ్డి, హరిష్, లచ్చయ్యలను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు రివార్డు కోసం ఉన్నతాధికారులను పంపనున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా వచ్చిన వ్యక్తులకు గదులు, కమర్షియల్ షెటర్స్ అద్దెకు ఇచ్చేందు ముందు అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.




వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ డిసిపి పురుషోత్తం

## సౌందర్య సంరక్షణకూ 'తులసి'



మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి అంటున్నారు నిపుణులు.

**మొటిమలకు...** ✦ తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావనాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖం కాంతివంతంగా మారుతుంది.

✦ తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధిత సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. ✦ తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చలుంటే..** ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకోసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. ◻

## వంటింట్లో ఈ చిట్కాలు

ఇంట్లో మనం ఎక్కువ సమయం గడిపేది, అధికంగా శ్రమించేది వంటగదిలోనే. అయితే వంట చేసే క్రమంలో తరచూ కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అవేంటి? వాటిని ఎలా అధిగమించాలో తెలుసుకుందాం..

గుడ్డు పెంకులు సులభంగా రావాలంటే.. సాధారణంగా కోడిగుడ్లను నేరుగా చల్లటి నీళ్లలో వేసి ఉడకబెడుతుంటాం. కానీ, ఇలా చేయడం వల్ల కొన్నిసార్లు గుడ్డు పెంకు తీయడం కష్టమవుతుంది. అందుకే నీళ్లు కాస్త వేడయ్యాక వాటిలో గుడ్లు వేసి ఉడకబెడితే.. పెంకులు సులభంగా వస్తాయంటున్నారు నిపుణులు. కావాలనుకుంటే ఈ వేడి నీటిలో కాస్త వెనిగర్ లేదా బేకింగ్ సోడా కలిపితే మరింత మంచి ఫలితం ఉంటుందంటున్నారు.

**ఆకుకూరలు తాజాగా...** ఆకుకూరలు తాజాగా ఉంటేనే రుచికరంగా ఉంటుంది. అయితే వీటిని గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితే త్వరగా వాడిపోతుంటాయి. ప్రత్యేకించి కొన్ని ఆకుకూరలు ఫ్రిజ్‌లో పెట్టినా తాజాదనం కోల్పోతాయి.



ఇలా జరగకుండా ఆకుకూరలను కట్ చేసి ఐస్‌క్యూబ్ ట్రేలో వేసి నీళ్లు పోసి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఇలా చేయడం వల్ల అవి తాజాగా ఉండడంతో పాటు అందులోని పోషకాలు తరిగిపోకుండా కూడా జాగ్రత్తపడచ్చట.

**నట్స్ ....** నట్స్‌లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. అయితే కొన్ని రకాల నట్స్‌పై పెంకు లాంటి పదార్థం ఉంటుంది. ఈ క్రమంలో అవి గట్టిగానే ఉన్నాయి కదా అని కొంతమంది వాటిని గది ఉష్ణోగ్రత వద్దే ఉంచుతారు. దీనికి బదులుగా వాటిని ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉండడంతో పాటు అందులోని పోషకాలు తరిగిపోకుండా జాగ్రత్తపడచ్చు.

**ఉల్లి తరిగేటప్పుడు ....** ఉల్లిపాయలు తరుగుతుంటే కళ్లలో నీళ్లు రావడం సహజమే! ఇలా జరగకుండా ఉండాలంటే. కట్ చేయడానికి అరగంట ముందు వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి. ఆ తర్వాత సులభంగా కట్ చేయచ్చు. ◻

## పాడి రైతులకు అండగా వెటర్నరీ అధికారి

**పాడి రైతులకు అండగా ఉన్నందుకే అవార్డు ఆమె ఫార్మసీ రంగంలో రాణించాలనుకున్నారు. కానీ, ఆర్థిక పరిస్థితులు.. వెటర్నరీ వైపు నడిపించాయి. అయితేనేం, అందులోనూ అద్భుతాలు చేస్తున్నారు. ముఖ్యంగా పశువులకు కృత్రిమ గర్భధారణ పద్ధతులను చురుగ్గా అమలు చేస్తున్నందుకే నంద్యాల జిల్లా చింతకుంట జూనియర్ వెటర్నరీ అధికారిణి అనురాధను 'జాతీయ గోపాలరత్న అవార్డు' వరించింది. ఈ సందర్భంగా ఆమెను గూర్చి తెలుసుకుందాం..**



నా స్వస్థలం నంద్యాల. నాన్న సుబ్బరాయుడు రజక వృత్తి చేస్తూ నన్ను చదివించారు. అమ్మ లక్ష్మీదేవి గృహిణి. ఇంటర్ బైపిసి గ్రూపు తీసుకుని 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. తరవాత ఫార్మసీ కోర్సులో చేరాను. ఈ రంగంలో రాణించాలనేది నా లక్ష్యం. కానీ, కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో ఉద్యోగం చేయాలని నిర్ణయించు కున్నా. ఆ సమయంలో వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు పడానడయి. దీంతో పార్మసీని వదిలి ఆ పరీక్షకు సన్నద్ధమవ్వడం మొదలుపెట్టా. 2004వ సంవత్సరంలో నిర్వహించిన ఈ పరీక్ష కోసం 350 మంది పోటీపడ్డారు. ఎంపికైన ఆరుగురిలో నేనొకదాన్ని. శిక్షణ అనంతరం 2006లో బండి ఆత్మకూరులో తొలి పోస్టింగు 2013లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ 2019లో జూనియర్ పశువైద్య అధికారిణిగా పదోన్నతి పొందాను. తర్వాత కొన్నాళ్లు గోపవరంలో విధులు నిర్వర్తించా. ఆ సమయంలోనే దేశంలో పశుసంపదను పెంచ డానికి కేంద్రం 'సెక్స్ సోర్టెడ్ సెమెన్ కృత్రిమ గర్భధారణ' (ట్రిపుల్ ఎస్ఎఐ) విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇది పాడి రైతులకు ఆర్థికంగా మేలు చేస్తుందనే ఆలోచనతో పశువులకు పెద్ద ఎత్తున కృత్రిమ గర్భధారణలు చేయించా. దీనివల్ల 2024-25వ సంవత్స రంలో 345 వరకు మేలుజాతి పెయ్య దూడలు జన్మించాయి. ఆ కృషికే జాతీయ గోపాలరత్న అవార్డు'కు ఎంపికయ్యా. దేశం మొత్తమ్మీద అన్ని కేటగిరీ లకు కలిపి మొత్తం 2,081 మంది పోటీపడగా మూడు కేటగిరీల్లో కేవలం 9 మందికి అవార్డు ను ఇచ్చారు. వారిలో నేను జాతీయ స్థాయిలో మూడో స్థానంలో నిలిచి ఈ అవార్డును అందుకున్నాను.



**కష్టపడి ఒప్పించా..** ట్రిపుల్ ఎస్ఎఐ విధానానికి రైతులను ఒప్పించడం కొద్ది కాలం కిందటి వరకూ కష్టంగానే ఉండేది. ఆ అధునాతన విధానంలో గేదెలకు కృత్రిమ గర్భధారణ చేయడానికి అయ్యే ఖర్చు ఎక్కువే అయినా వెంటనే ఫలితం వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. ఈ నేపథ్యంలో రైతులపై ఒకింత ఆర్థికభారం పడుతుండడంతో వారు వెనకాడేవారు. అయినా సరే, ఓపిగ్గా వారికి నచ్చజెప్పేదాన్ని క్రమంగా వారిలో మార్పు వచ్చింది. ఈ ప్రయత్నా నికే ఈ ఏడాది స్వాతంత్ర్యదినోత్సవం రోజున నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నా. రాష్ట్రస్థాయిలో అత్యధిక చూలు శాతం సాధించి 2023లో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ చేతుల మీదుగా అవార్డునీ అందుకున్నా. ◻

## గుమ్మానికి మామిడాకులెందుకు?

మామిడి, రావి, జువ్వి, మర్రి, ఉత్తరేణి- ఆకులను పంచపల్లవాలంటారు. వీటిని శుభకార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాలను కట్టడం శుభసూచకంగా భావిస్తారు. యజ్ఞ యాగాదుల్లో మామిడాకులకు కట్టడం



శుభసూచకంగా భావిస్తారు. యజ్ఞ యాగాదుల్లో మామిడాకులతో కూడిన ధ్వజారోహణం చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. పూజా కళశం లోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభి వృద్ధికి సంకేతం. మామిడా కుల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గుమిగూడినప్పుడు ఎదురయ్యే మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వల్ల పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగుతుంది. మామిడాకుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్ద చెబుతారు. ◻

## బెస్ట్ ఫ్రెండ్ దూరమైందా?




ప్రాణానికి ప్రాణంగా కలిసి బతికిన, మన అనుకున్న వాళ్లే ఒక్కోసారి దూరమై పోతుంటారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవడం కష్టమే! బ్రేకప్.. ప్రేమికుల మధ్యే కాదు.. ఒక్కోసారి ప్రాణ స్నేహితుల మధ్యా సహజమే..! మరి ఇలాంటి పరిస్థితులలో ఆ బాధ నుంచి ఎలా బయటపడాలి? తెలుసుకుందాం..

**రియలైజ్ అవ్వాలి!....** ఎంతసేపూ బాధపడుతూ కూర్చుంటే స్నేహబంధం విడిపోవడానికి అసలు కారణమేంటో గుర్తించలేం. కాబట్టి ఇద్దరూ విడిపోవడానికి తప్పు మీదా? లేదంటే మీ స్నేహితురాలిదా? అన్న విషయం ముందుగా తెలుసుకోవాలి. ఈ క్రమంలో ఒకవేళ తప్పు మీవైపు ఉంటే.. వెళ్లి క్షమాపణ కోరి.. బంధాన్ని తిరిగి నిలబెట్టుకోవడం ఓ పద్ధతి! లేదు.. తప్పు తన వైపు ఉంది.. అయినా మీ నుంచి విడిపోదామనే కోరుకుంటే మాత్రం మీరు బతిమాలాల్సిన పని లేదంటున్నారు నిపుణులు. ఈ విషయాన్ని గ్రహించి.. తప్పు తన వైపు పెట్టుకొని నన్నే దోషిని చేస్తున్నప్పుడు నేనెందుకు తన గురించి ఆలోచించాలి. అని మీ మనసుకు చెప్పుకోండి ఇలా అసలు విషయం గ్రహించిన మరుక్షణం నుంచి మీలో మార్పు మొదలవడం మీరు గుర్తించచ్చు. ఈ మార్పే మీ బాధను దూరం చేసి సంతోషాన్ని దగ్గర చేస్తుంది.

**వాటి డిలీట్ చేయండి !** ఎంత వద్దనుకున్నా ఒక్కోసారి చేదు జ్ఞాపకాలన్నీ గుర్తుకు రావడం సహజం. ఇలాంటప్పుడు చాలామంది చేసే పని.. ఆ జ్ఞాపకాల తాలూకు ఫొటోలు, వీడియోలు చూడడం, సందేశాలు చదవడం.. నిజానికి దీనివల్ల బాధ రెట్టింపవడం తప్ప మరే ప్రయోజనం లేదు. అందుకే వాటిని ఇంకా అట్టే పెట్టుకోకుండా తొలగించడం వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుంది. అలాగే ఇలా మనసుకు బాధ కలిగినప్పుడు ఒంటరిగా ఉండకుండా మీ ఇంట్లో వాళ్లతో మీ బాధను పంచుకోవడం, వాళ్లతో కాస్త సమయం గడపడం వల్ల.. మరింత కుంగిపోకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా ఆ బాధను త్వరగా మర్చిపోయే అవకాశాలూ ఎక్కువే. ◻

## వర్చువల్ వర్కవుట్స్ ట్రెండ్ !



ఫిట్‌నెస్ ట్రెండ్‌గా మారిన కొత్తల్లో.. వ్యాయామం చేస్తున్న ఏ అమ్మాయిని చూసినా చెవిలో ఇయర్‌ఫోన్స్ ఉండేవి. పరుగు, ప్లాంక్స్, లెగ్‌ప్రెస్, పుల్‌డౌన్.. వంటివి ఏం చేసినా పాటలు వినాల్సిందే. తర్వాత యోగ ట్రెండ్ అయినప్పుడేమో టివిలూ, ఫోన్లూ వ్యాయామశైలిలో భాగం చేశారు. వాటిని చూస్తూ యోగ ఆసనాల్ని అనుసరించేవారు. అలానే ఇప్పుడు 'వర్చువల్ వర్కవుట్స్' ట్రెండ్ అవుతున్నాయి. దీనిలో వీఆర్ గాగుల్స్ (హెడ్‌సెట్)ను ధరిస్తారు. మనకు కావాల్సిన జిమ్ రొటీన్ ప్లే చేసుకుని, వ్యాయామం మొదలుపెడితే సరి. బాక్సింగ్, డాన్స్, సైక్లింగ్, పరుగడు వంటి అన్నింటికీ తగినట్లుగా వాతావరణమూ మారుతుంది. స్క్రీన్‌లో 3డి ఎఫెక్ట్ ఉంటుంది. దాంతో ఇంట్లోనే ఉన్నా.. జిమ్, ఆరుబయట వాతావరణాన్ని తలపిస్తుంది. పైగా, దశల వారీగా మనం చేయాల్సినవన్నీ వీడియోలో చూపిస్తూ ఉంటుంది. దాన్ని ఫాలో అయిపోతే సరి. వేలకువేలు జిమ్‌లకు ధారపోసి.. ఒక రోజు వెళ్లి ఇంకొక రోజు వెళ్లక డబ్బులు వృథా చేసే బదులు, ఈ పద్ధతి పాటిస్తే మేలు అంటున్నారు ఇప్పటి అమ్మాయిలు మీకూ అలాగే అనిపిస్తే ప్రయతిననంచి చూడండి మరి! ◻

## బాలకృష్ణతో నటించడం నా అదృష్టం



'అఖండ 2 తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

**ఈ చిత్రంలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** చాలా ఎక్సైటింగ్ గా ఉంది. దాదాపు పదేళ్ళ తర్వాత మళ్లీ నేను థియేటర్స్‌కి వస్తున్నాను. ఈ చిత్రంలో జనని అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా స్వీట్, కేరింగ్. తనకి అఖండ బ్లెస్సింగ్స్ ఉంటాయి.

**బజరంగీ భాయిజాన్ తర్వాత ఈ మధ్యకాలంలో ఏవైనా క్యారెక్టర్స్ వచ్చాయా?**
చాలా పాత్రలు వచ్చాయి. అయితే నేను ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూశాను. అలాంటి సమయంలో అఖండ2 అవకాశం వచ్చింది. లెజెండరీ నందమూరి బాలకృష్ణ గారితో నటించడం ఒక గొప్ప అవకాశం.

**మీరు బాలకృష్ణ గారి సినిమాలు చూశారా?**
నేను బాలకృష్ణ గారి సినిమాలు చూశాను. భగవత్ కేసరి, వీరసింహా రెడ్డి, డాకు మహారాజ్, అఖండ ఎలా ఎన్నో సినిమాలు చూశాను.

**బాలకృష్ణ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
బాలకృష్ణ గారు వెరీ కూల్. ఒక లెజెండరీ యాక్టర్ తో కలిసి నటించడం అంటే మొదట చాలా నెర్వస్ ఫీల్ అయ్యాను.

**తెలుగు ఇండస్ట్రీకి రావడం ఎలా అనిపించింది?**
చాలా ఆనందంగా ఉంది. నా రెండో సినిమానే తెలుగు సినిమా కావడం, ఒక లెజెండరీ యాక్టర్‌తో నటించడం అద్భుతమైన అనుభూతి.

**బోయపాటి గారితో పనిచేయడం ఎలా అనిపించింది?**
బోయపాటి గారు ఎంతో కేర్ తీసు కున్నారు. షూటింగ్ చేస్తున్నప్పుడు నెర్వస్ గా ఫీల్ అయితే నువ్వు తప్ప కుండా చేయగలవని ఎంతో ప్రోత్స హించేవారు.


# తెర

## చిరు, వెంకీల మాస్ డ్యాన్స్



మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ లపై 'మన శంకరవరప్రసాద్ గారు' కోసం అదిరిపోయే మాస్ డ్యాన్స్ సాంగ్ షూటింగ్ ప్రారంభం మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల 72 మిలియన్లకు పైగా వ్యూస్ ని సంపాదించి ఎప్పటికే ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్ ని విశేషంగా అలరించనుంది. హైదరాబాద్ లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, వెంకటేష్‌లపై స్టైలిష్ డ్యాన్స్ సాంగ్ షూటింగ్‌ని మేకర్స్ ప్రారంభించారు. తొలిసారిగా, చిరంజీవి, వెంకటేష్ ఒక ఉత్సాహ భరితమైన, గ్రాండ్ సెలబ్రేషన్ నంబర్ లో కలిసి అలరిస్తున్నారు.

## వివాహ బంధంలోకి సమంత



ప్రముఖ నటి సమంత రూత్‌ప్రభు, చలనచినరత నిర్మాత, దర్శకుడు రాజ్‌నిడిమోరు సోమవారం ఉదయం కోయం బత్తూరులోని ఈశా యోగ కేంద్రంలో ఉన్న లింగ భైరవి దేవి సన్నిధిలో పవిత్ర మైన 'భూతశుద్ధి వివాహం' ద్వారా ఒక్కట య్యారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకను అనాదిగా వస్తున్న యోగ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఆలోచనలు, భావోద్వేగాలు లేదా భౌతికతకు అతీతంగా, దంపతుల మధ్య లోతైన బంధాన్ని ఏర్పరచడానికి రూపొందించిన విశిష్టమైన ప్రక్రియే ఈ 'భూతశుద్ధి వివాహం' లింగ భైరవి ఆలయాల్లో లేదా ఎంపిక చేసిన ప్రదేశాల్లో నిర్వహించే ఈ వివాహ క్రతువు, వధూవరుల దేహాల్లోని పంచభూతాలను శుద్ధిచేస్తుంది. వారి దాంపత్య ప్రయాణంలో సామరస్యం, శ్రేయస్సు, ఆధ్యాత్మికత వెల్లి విరిసేలా దేవి అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంది. ◻

## 'యుఫోరియా' గ్రాండ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందిస్తోన్న లేటెస్ట్ మూవీ 'యుఫోరియా' శ్రీమతి రాగిణి గుణ సమర్పణలో గుణ హ్యాండ్ మేడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ, యుక్తా గుణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. నూతన నటీనటులతో గుణ శేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీజర్‌ను గమనిస్తే.. నేటి యూత్ డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎలా పెడదారులు పడుతుందనే విషయాన్ని చూపిస్తూనే తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉండాలనే విషయాన్ని భూమిక పాత్రతో పరిచయం చేశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. యుఫోరియా చిత్రాన్ని ముందుగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అనుకోకుండా చాలా సినిమాలు అదే రోజున రిలీజ్ అవుతున్నాయి. బాక్సాఫీస్ దగ్గర ఈ క్లాష్‌ను తగ్గించటానికి యుఫోరియా సినిమాను ఫిబ్రవరి 6, 2026న విడుదల చేయటానికి మేకర్స్ నిర్ణయించుకుని అధికారికంగా ప్రక టించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న యుఫోరియాలో గుణ శేఖర్ అసలేం చూపించబోతున్నారో చూడటానికి అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ స్పందిస్తూ క్రిస్మస్ 2025న అనుకోకుండా చాలా సినిమాలు రిలీజ్‌లకు సిద్ధమయ్యాయి. ఈ బాక్సాఫీస్ రద్దీని తగ్గించటానికి, యుఫోరియా వంటి సినిమాకు మంచి రిలీజ్ డేట్ అవసరమని భావించాం.



## 'దండోరా'లవ్ సాంగ్

ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే. ఐ లవ్ యు చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఓకే చెప్పేస్తే.. ఎలా ఉంటుంది.. అతని మనసు ఎలా ఊయల ఊగుతుంది. ఇద్దరు కలిసి ఎవరికీ తెలియకుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా ఉంటాయి. ఇంతకీ ప్రేమికులు పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవా లంటే మాత్రం 'దండోరా' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొంది స్తోన్న తాజా చిత్రం 'దండోర్రా. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మోనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్ర ధారులు. మురళీ కాంత్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. హ్యూమర్ టచ్‌తో పాటు మంచి సోషల్ మెసేజ్ ఉన్న సినిమాను మేకర్స్ మన ముందుకు తీసుకురాబోతున్నారనే విషయం తెలిసింది. ఇలా ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ను అలరించిన 'దండోరా' నుంచి లేటెస్ట్‌గా 'పిల్లా..' అనే లిరికల్ వీడియో సాంగ్ రిలీజైంది.



## రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ కొత్త కార్యవర్గం



రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ సర్వసభ్య సమావేశం 30-11-25 న ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగింది. డాక్టర్ ఎం. వినోద్ బాల ప్రధాన ఎన్నికల అధికారిగా, ఎన్నికల కమిటీ నూతన కార్యవర్గానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి... 27- 11 -25న నామినేషన్ల ఉపసంహారణ తరువాత అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచినట్లు ప్రకటించారు. ఎన్నికైన నూతన కమిటీ.... బుర్రా సాయి మాధవ్, అంజన్ మేగోటి సమక్షంలో సర్వసభ్య సమావేశంలో ప్రమాణస్వీకారం చేసింది. ఫిలిం ఛాంబర్ లో పెద్ద సంఖ్యలో హాజరైన సభ్యుల సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. సంస్థ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై ప్రధాన కార్యదర్శి నివేదికను జి. శ్రీ శశాంక సభ్యులకు వెల్లడించారు. అతిథులు శివ నాగేశ్వరరావు, కాదంబరి కిరణ్ కుమార్... ఏకగ్రీవంగా ఎన్నికైన సర్వశ్రీ కొమ్మనాపల్లి గణపతి రావు (అధ్యక్షులు), జి. శ్రీ శశాంక (ప్రధాన కార్యదర్శి), వై నరేంద్ర కుమార్ (కోశాధికారి), గోవర్ధన్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్)ఖి బి.వి.రామారావు (వైస్ ప్రెసిడెంట్), ఎం. ఫణి కుమార్ (జాయింట్ సెక్రెటరీ), ఇతర ఈసీ మెంబర్స్‌ని అభినందించారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ కవి రచయిత "అందెశ్రీ"కి సభ రెండు నిమిషాల మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది!!

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ బౌలింగ్ కింగ్స్

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు

**న్యూఢిల్లీ:** ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో బౌలర్ల పాత్ర మరింత ముఖ్యమైంది. సుదీర్ఘ స్పెల్‌లు, మ్యాచ్ గమనాన్ని మార్చే బంతులు, కష్టమైన పరిస్థితుల్లో వికెట్లు తీయగల సామర్థ్యం, వీటితో కొందరు బౌలర్లు డబ్ల్యూటీసీ చరిత్రలోనే తమదైన ముద్ర వేశారు. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన టాప్5 జాబితాలో ముగ్గురు ఆస్ట్రేలియా, ఇద్దరు భారతీయ బౌలర్లు ఉన్నారు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక వికెట్లు (219) తీసిన బౌలర్‌గా ఆస్ట్రేలియా ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లయన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2019 నుంచి అతను ఈ ఫీట్‌ను సాధించాడు. లయన్ బౌలింగ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అతని లైన్ లెంగ్త్, బ్యాట్స్‌మెన్‌లను తప్పు చేయడానికి ఉసిగొల్పే సామర్థ్యం. అతని బెస్ట్ స్పెల్ 8/64. అతను 13 సార్లు నాలుగు వికెట్లు, 10 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అలాగే ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 215 వికెట్లతో లయన్‌కు చాలా దగ్గరగా ఉన్నాడు. అతని పేస్, స్వింగ్, బౌన్స్ ద్వారా కమిన్స్ డబ్ల్యూటిసిలో అనేక మ్యాచ్‌లు గెలిపించాడు. అతని అద్భుతమైన సగటు 22.13, బెస్ట్ స్పెల్ 6/28తో అతను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌లలో ఒకడిగా నిలిచాడు. లెఫ్ట్ హ్యాండ్ పేసర్ మిచెల్ స్టార్క్ తన ఇన్‌స్వింగ్ యార్కర్లతో, యాంగిల్‌తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడతాడు. స్టార్క్ ఇప్పటివరకు 201 వికెట్లు తీశాడు. అతని స్ట్రైక్ రేట్ (43.33) చూస్తే, అతను పాత బంతితో, కొత్త బంతితో కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీయగల ప్రమాదకరమైన బౌలర్ అని అర్థమవుతుంది. ఇక టీమిండియా గ్రేట్ స్పిన్నర్ ఆర్. అశ్విన్ డబ్ల్యూటీసీలో 195 వికెట్లు తీశాడు. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 7/71. అత్యంత తక్కువ బౌలింగ్ సగటు 21.49 కలిగి ఉన్న బౌలర్‌లలో అతను ఒకడు. స్పిన్, ఫ్లైట్, వేగంలో మార్పుల ద్వారా అశ్విన్ ఎల్లప్పుడూ బ్యాట్స్‌మెన్‌లకు పెద్ద సవాలు విసురుతాడు. మరో భారత్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 184 వికెట్లు తీసి టాప్5లో నిలిచాడు. అతని సగటు 18.90, స్ట్రైక్ రేట్ 40.53తో అతను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడు అని నిరూపించాడు. బుమ్రా ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్, రివర్స్ స్వింగ్‌తో ప్రపంచంలోని ప్రతి బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడతాడు.



### సుల్తాన్ అజ్లాన్ షా కప్..

# భారత్ ఓటమి

## 0-1 తేడాతో బెల్జియం గెలుపు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, బెల్జియం చేతిలో 0-1 తేడాతో భారత్ ఓడిపోయింది. దీంతో భారత్ జట్టు రజత పతకంతో సరిపెట్టుకుంది. మలేషియాలోని ఇపోలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో భారత్‌ను చిత్తు చేసిన బెల్జియం సుల్తాన్ అజ్లాన్ షా కప్‌ను గెలుచుకుంది. 34వ నిమిషంలో థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ చేసిన ఏకైక గోల్ కారణంగా భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. అంతకు ముందు కెనడాపై 14-3 తేడాతో భారీ విజయం సాధించిన తర్వాత ఈ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన భారత్, తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మార్చలేకపోయింది. ఈ టోర్నమెంట్‌లో జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్, సంజయ్ విజయం సాధించినప్పటికీ, వారు బెల్జియన్ రక్షణను ఓడించలేకపోయారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఎదుర్కొన్న ఏకైక ఓటమి లీగ్ దశలో బెల్జియం చేతిలోనే జరిగింది. ప్రాథమిక దశలో బెల్జియం భారత్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. రెండు జట్ల మధ్య తీవ్రమైన మిడ్‌ఫీల్డ్ పోరాటాలు జరిగాయి. మొదటి అర్ధభాగం గోల్ లేకుండా ముగిసింది, కానీ రెండు జట్లు వ్యూహాత్మక ఆటను ప్రదర్శించాయి. బెల్జియం ప్రారంభంలో రెండు పిసిలు సంపాదించినప్పటికీ, భారతదేశం వారిని దూరంగా ఉంచడంలో బాగానే చేసింది. మ్యాచ్‌లో స్థిరపడటానికి భారతదేశం కొంత సమయం పట్టింది, ఆట అర్ధభాగంలో 0-0తో సమంగా ఉండటంతో, బెల్జియం తన జోరును మార్చుకుని భారత్‌పై ఒత్తిడి పెంచింది. భారత జట్టు మూడవ క్వార్టర్‌లో కూడా బెల్జియన్ డిఫెన్స్‌ను అధిగమించలేకపోయింది. 34వ నిమిషంలో స్టాక్‌బ్రోక్స్ గోల్ చేయడంతో భారతదేశం స్కోరును సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ బెల్జియం విజయాన్ని ముగించడంలో విజయవంతమైంది.

### ట్రయాంగిల్ సిరీస్‌లో..

# సంయుక్త విజేతగా భారత్, అఫ్ఘానిస్థాన్

**న్యూఢిల్లీ:** అండర్ 19 ట్రైయాంగిల్ వన్డే టోర్నమెంట్‌లో భారత్, అఫ్గనిస్తాన్ జట్టు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దిత్వా తుపాను ప్రభావంతో బెంగుళూరులో భారీ వర్షం కురియడంతో మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసిన దశలో వెలుతురు లేమి, వర్షం కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆ తర్వాత ఎంత సేపు ఎదురు చూసినా వర్షం తగ్గుముఖం పట్టకపోవడం, ఆట తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. తదుపరి రెండు జట్లు సంయుక్త ఛాంపియన్లుగా ప్రకటించారు. ఇక భారత్ బ్యాటర్లలో కనిష్క్ చౌహాన్ (28 నాటౌట్), అభిజ్ఞ కుందు (27) ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ విహాన్ మల్హోత్రా (10), వన్ష్ అచార్య (2), వఫి (2), వినీత్ (0) విఫమయ్యారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్ అజీజ్ 2 వికెట్లు పడగొట్టాడు.

ఆట



### ఆసియా కప్ క్వాలిఫయర్స్..

# భారత్‌కు ఫైనల్ బెర్త్ కన్ఫమ్

## ఇరాన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి పురుషుల అండర్ 17 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై విజయంతో భారత్ ఆసియా కప్ ఫైనల్స్‌కు చేరుకుంది. అహ్మదాబాద్‌లో జరిగిన క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. ఏడు పాయింట్లతో ఇరాన్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టి అజేయంగా నిలిచింది. అయితే జట్టు ముందుకు సాగడానికి ఒక డ్రా మాత్రమే అవసరం ఉంది. నాలుగు పాయింట్లతో ఉన్న భారత్‌కు విజయం తప్ప మరో అవకాశం లేదు. మొదట 45+1 నిమిషంలో ఫార్వర్డ్ ఆటగాడు డల్లాల్మున్ గాంగ్టే పెనాల్టీని గోల్‌గా మార్చడంతో స్కోరు సమమైంది. ఆ తర్వాత 52వ నిమిషంలో గున్లీబా వాంగ్ఖెరక్పామ్ విజేతను గోల్‌గా మార్చింది. మొదట 10వ నిమిషంలో కెప్టెన్ మహాన్ బెహెష్టి చేసిన లాంగ్ రేంజ్ ప్రయత్నాన్ని తప్పించారు. ఆట ముగిసే సమయానికి, ఎడమ వైపు నుండి వచ్చిన ఒక కార్నర్ ఇరానియన్ బాక్స్ లోపల గందరగోళానికి దారితీసింది. డిఫెండర్ అమీర్మహాన్ ఆఫ్రోజియాని లూపింగ్ బంతిని క్లియర్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. దీంతో ఇరాన్ ముందుకు దూసుకెళ్లి 64వ నిమిషంలో బెహెష్టి చేసిన ప్రమాదకరమైన ఫ్రీకిక్ సర్కార్ నుండి మరో విన్యాసపూరిత సేవ్ చేయడంతో భారత్ గెలుపు అనివార్యమైంది.



### ప్రపంచ కప్‌లో..

# జపాన్ గెలుపు

## 4-8 తేడాతో భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో జపాన్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ఉత్సాహభరితమైన ప్రదర్శనను అందించింది కానీ ఆదివారం జరిగిన రెండవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 4-8 తేడాతో చిత్తుగా పరాజయం చెందింది. మానికా బాత్రా-మానవ్ ఠక్కర్ టాప్ 10 ప్రపంచ ప్రత్యర్థులపై విజయాలు నమోదు చేశారు. మివా హారిమోటో-షున్సుకే టోగామి చేతిలో మిక్స్‌డ్ డబుల్స్ ఓపెనర్ యశస్విని ఘోర్పడే-ఆకాష్ పాల్ 0-3 తేడాతో ఓడిపోవడంతో జపాన్ ఆరంభంలో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ వరుస గేమ్‌ల ఓటమితో భారత్ తీవ్ర ఒత్తిడిలోకి ఎదుర్కొంది. ఆ తర్వాత మానికా బాత్రా తన కెరీర్‌లో అత్యుత్తమ ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 8వ ర్యాంక్‌లో ఉన్న మిమా ఇటోను 2-1 (9-11, 11-8, 11-8)తో ఓడించింది. ఈ విజయం జపాన్ స్టార్‌పై ఆమె తొలి విజయాన్ని నమోదు చేసి మొత్తం టైను 1-1తో సమం చేసింది. ప్రపంచ 8వ ర్యాంకర్ సోరా మత్సుషిమాపై జరిగిన పురుషుల సింగిల్స్ రబ్బర్‌లో మానవ్ ఠక్కర్ అద్భుతమైన ప్రదర్శనతో భారత్‌కు రెండో విజయాన్ని అందించాడు. ఠక్కర్ 2-1 (11-9, 11-4, 6-11)తో విజయం సాధించి, టైలో భారత్‌ను తొలిసారిగా ఆధిక్యంలో నిలిపాడు. అయితే, మహిళల డబుల్స్ ద్వారా జపాన్ తిరిగి నియంత్రణ సాధించింది. హినా హయాటా మరియు మిమా ఇటోల జోడీ 3-0తో దియా చిటాలే మరియు యశస్విని ఘోర్పడేలను ఓడించి జపాన్ ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. జపాన్ మిగిలిన రబ్బర్లను సమర్థవంతంగా ఓడించి 8-4 ఫలితాన్ని సాధించింది.

# రూ.10 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**న్యూఢిల్లీ,డిసెంబరు 1:** వినియోగదారులకు ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు గుడ్ న్యూస్ చెప్పాయి. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ .10 తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వస్తా యి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా గానే తాజాగా సవరించిన ధరలు వెల్లడించాయితాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల



కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,580గా ఉంది. గతంలో ఇది రూ.1,590గా ఉండేది. కోల్‌కతాలో రూ.1,694 నుంచి రూ.1,684కు తగ్గింది.ఇక ముంబైలో రూ.1,542గా ఉన్న ధర రూ.1,531.50కి దిగొచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ ఎల్‌పీజీ ధర రూ.1,746 నుంచి రూ. 1,736కు తగ్గింది. మరోవైపు, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14. 2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య ఉంది.

# మందగించిన పారిశ్రామిక ఉత్పత్తిసూచీ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు1:** భారత పారిశ్రామిక ఉత్పత్తిసూచీ అక్టోబరులో మందగించింది. 0.4శాతంమాత్రమే పెరిగింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలనుపరిశీలిస్తే పండుగ దినాలు, దసరా, దీపావళి, ఛాత్ పండుగల కారణంగా ఉత్పత్తి మందగించినట్లు తేలింది. సెప్టెంబరులో ఉన్న 4శాతం వృద్ధినుంచి వెనుకబడింది. 2024 అక్టోబరులో అయితే 3.5శాతం వృద్ధినమోదుచేస్తే ఆస్థాయికి కూడా గత అక్టోబరు నమోదుకాలేదు. మౌలిక వనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులు 7.1శాతంగా పెరిగాయి. క్యాపిటల్ గూడ్స్ అంటే భారీ యంత్రసామగ్రి విభాగం



2.4శాతం, అంతర్ వస్తూత్పత్తి తయారీ రంగం 0.9శాతం పెరిగింది. ప్రాథమిక ఉత్పత్తులు 0.6శాతం తగ్గాయి. వినియోగరంగ ఉత్పత్తులు 0 .5శాతం, ఇతర నాన్ డ్యూరబుల్ ఉత్పత్తులు 4.4శాతం క్షీణించాయి. ఉత్పత్తిరంగంలో మెటల్స్, ఆటోమొబైల్స్ కొంత మద్దతిచ్చాయి. ఉత్పత్తిరంగం పరంగా మొత్తం 1.8శాం వృద్ధిని నమోదుచేసింది. ప్రాథమిక మెటల్స్ 6.6శాతం, కోక్, రిఫైండ్ పెట్రోలియం ఉత్పత్తులు 6.2శాతం, మోటారు వాహణాలు,ట్రైలర్లు, సెమీ ట్రైలర్లు 5.8శాతం ఉత్పత్తి నమోదుచేసింది. ఆటోమొబైల్‌పరంగా ఆటో విడిభాగాలు, ప్యాసింజర్‌కార్లు వాణిజ్యవాహనాల్లో వృద్ధినమోదయింది.

వాణిజ్యం



# జిఎస్టీ వసూళ్లు స్వల్పవృద్ధి మాత్రమే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** జిఎస్టీ వసూళ్లు నవంబరులోస్వల్పంగా0.7శాతంమాత్రమే పెరిగాయి. రూ.1,70, 276 కోట్లు వసూలయ్యాయి. గతనెలలో 1.52 లక్షలకోట్లు వసూళ్లు జరిగినట్లు కేంద్రం డేటా విడుదలచేసింది.అదే గత ఏడాది నవంబరులో 1,69,016కోట్లు వసూళ్లు జరిగాయి. ఇక నికరంగా చూస్తే జిఎస్టీ వసూళ్లు నవంబరులో ఈ ఏడాది 1,52,079 కోట్లు రాబట్టినట్లు కేంద్రం వెల్లడించింది. గతఏడాది ఇదేనెలలో రాబట్టిన నికరవసూళ్లతోపోలిస్తే 1.3శాతం పెరిగాయి. స్థూల దేశీయ రాబడులు రూ.1,24,300 కోట్లుగా ఉన్నాయి. దేశీ రాబడుల్లో 2.3శాతంగా క్షీణించింది. 2024 నవంబరులో రూ.1,27,281 కోట్లు వసూళ్లు జరిగాయి. దేశీయరాబడులు రూ.34, 843 కోట్లుసిజిఎస్‌టి, రూ.42,522 కోట్లు ఎస్జీఎస్టీ, రూ.46,934 కోట్లు ఐజిఎస్‌టి రాబడులున్నాయి. వీటికిభిన్నంగా దిగుమతులనుంచి వచ్చిన వసూళ్లు భారీ వ1ద్ధిని నమోదుచేసింది. స్థూల దిగుమతుల రాబడులు ఐజిఎస్టీ రూ.45,976 కోట్లుగా ఉనానయి. 10.2శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది నవంబరులో 41,736 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇక రీఫండ్స్ కూడా గతనెలలో 4.0శాతం తగ్గాయి. రూ.18,196 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 18,954 కోట్లుగా ఉన్న మొత్తం ఈసారి కట్టడి అయింది. నికర రాబడుల సంఖ్యాపరంగా దేశీయ రాబడి రూ.1,15,558 కోట్లుగా ఉన్నాయి. నికర ఎగుమతులు, దిగుమతుల రాబడులు రూ.36,521కోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రాల వారీగాచూస్తే ఎస్జీఎస్టీ ముందస్తు సెటిల్మెంట్లు ఒకటిశాతం తగ్గాయి. అనేక రాష్ట్రాలు ప్రతికూల వృద్ధిని నమోదుచేయడంతో క్షీణించినట్లు తేలింది. మిజోరమ్ అతితక్కువగా మైనస్ 41% ఆ తర్వాతసిక్కిమ్ మైనస్ 35శాతం, జమ్ముకాశ్మీర్; ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మైనస్ 15% చొప్పున ప్రతికూల వృద్ధినినమోదుచేసాయి. ఇక ఈశాన్యంలోని అరుణాచల్‌ప్రదేశ్‌లో 33శాతం, నాగాలాండ్‌లో 24శాతం, ఇతర ప్రాదేశిక ప్రాంతాల్లో 20శాతం చొప్పున వృద్ధిని నమోదుచేసినట్లు కేంద్రం వివరించింది.

### భారతీయుల వల్ల అమెరికాకు

# ఎంతో మేలు: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికాకు ఎంతో మేలు జరిగిందని టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసించారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, కొన్ని కంపెనీలు హెచ్1బీ వీసా విధానాన్ని దుర్వినియోగం చేశాయని, అందుకే అమెరికాలో కొన్ని వలస వ్యతిరేక విధానాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై మస్క్ తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్ 1బీ వీసా వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకున్నాయి (గేమ్డ్ ది సిస్టమ్). ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలి. కానీ, అంతమాత్రాన హెచ్1బీ ప్రోగ్రామ్‌ను పూర్తిగా మూసివేయాలనే వాదన సరైంది కాదు. అలా చేస్తే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంటుందని మస్క్ అన్నారు. కొందరు అనుకున్నట్లు వలసదారుల వల్ల స్థానికులు ఉద్యోగాలు కోల్పోతున్నారనేది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. మా కంపెనీలలో క్లిష్టమైన పనులను పూర్తి చేయడానికి తగినంత మంది ప్రతిభావంతులు దొరకడమే కష్టంగా ఉంది. అందుకే, మరింత మంది ప్రతిభావంతులు వస్తే మంచిదేనని తెలిపారు. తమ కంపెనీలలో ప్రపంచంలోని అత్యుత్తమ టాలెంట్ ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బైడెన్ ప్రభుత్వ వలస విధానాలను మస్క్ తప్పుబట్టారు. బైడెన్ హయాంలో సరిహద్దు నియంత్రణలు లేకపోవడంతో అక్రమ వలసలు భారీగా పెరిగాయి. సరిహద్దులు లేకపోతే అదొక దేశమే కాదని ఆయన విమర్శించారు. గతేడాది అమెరికా జారీ చేసిన హెచ్1బీ వీసాలలో 71 శాతం భారతీయులే పొందడం గమనార్హం.





# మార్కెట్లకు ఆర్‌బిఐ ఎంపిసి భయాలు

## రికార్డుస్థాయికి పెరిగి నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి, డిసెంబరు 1:** భారత రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో వారం ప్రారంభంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దీనికి తోడు హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ జరగడంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, ఆ జోరును చివరి వరకు కొనసాగించలేకపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 64.77 పాయింట్ల నష్టంతో 85,641.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.20 పాయింట్లు కోల్పోయి 26,175.75 వద్ద ముగిసింది. రెండో త్రైమాసికం జీడీపీ వృద్ధి మెరుగ్గా నమోదు కావడం, రూపాయి విలువ బలహీనపడటంతో డిసెంబర్‌లో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు తగ్గాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మార్కెట్లు ఒక రేంజ్‌కే పరిమితమయ్యాయని వారు పేర్కొన్నారు. దీనికి తోడు నవంబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. అయితే, ఆటోమొబైల్ రంగం మాత్రం రాణించింది. నవంబర్‌లో బలమైన అమ్మకాలు, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ వంటివి ఈ రంగానికి కలిసొచ్చాయి. నిఫ్టీ ఆటో సూచీ 0.25 శాతం పెరిగింది. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ రంగాలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.39 శాతం లాభపడింది. ప్రధాన షేర్లలో బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నష్టపోయాయి. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, కోటక్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.25 శాతం లాభంతో సెషన్‌ను ముగించింది.

### ఇకపై అన్ని ఫోన్లలో 'సంచార్‌సాథీ'

# యాప్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో సంచార్ సాథీ పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారులను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది. కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్‌పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.